ప్రజా దర్బార్ కార్యక్రమం




# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

పరకాల 22వ వార్డులో కాలేజీ గ్రౌండ్ సమస్యలపై కౌన్సిలర్ అల్లే దశరథం పరిశీలన




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 114 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- మంగళవారం 21 ఏప్రిల్ 2026

# కల్వకుంట్ల కుటుంబానికి కాలం చెల్లింది

## - వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా కూడా దక్కదు

● వచ్చే ఎన్నికల్లో రా...తేల్చుకుందాం ● కాళేశ్వరంలో లక్షకోట్లు మింగారు రైతు సంక్షేమం కాంగ్రెస్ విధానం ● రెండోవిడత రైతు భరోసా నిధులను విడుదల ● 2034 వరకు మళ్లీ కాంగ్రెస్‌దే అధికారం ● 2029లో నువ్వో.. నేనో తేల్చుకుందాం ● మహేశ్ గౌడ్, నా జోడీతో మళ్లీ అధికారం దక్కించుకుంటాం ● నస్తూర్‌పల్లిలో బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి



**జయశంకర్ భూపాలపల్లి,ఏప్రిల్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాజకీయాల్లో మాటల యుద్ధం ముదిరి పాకాన పడింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన విమర్శలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత తీవ్రంగా స్పందించారు. కేసీఆర్ మళ్ళీ అధికారంలోకి వస్తానని భ్రమపడుతున్నారని, కానీ తెలంగాణలో ఆ కుటుంబం శకం శాశ్వతంగా ముగిసిపోయిందని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన అవినీతి, అరాచక పాలనను ప్రజలు మర్చిపోలేదని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీని ఎలాగైతే తిరస్కరించారో, 2029 ఎన్నికల్లోనూ అదే ఫలితం పునరావృతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. పెద్ద పెద్ద ప్రాజెక్టులు కట్టి రైతులకు నీరిచ్చింది కాంగ్రెస్ పార్టీ అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పంటలకు గిట్టుబాటు ధర ఇచ్చే చట్టాన్ని తీసుకొచ్చిందని గుర్తు చేశారు. ప్రజాపాలనలో రైతు ఉత్సవాల పేరుతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తూర్‌పల్లిలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో సీఎం పాల్గొన్నారు. సభావేదిక పైనుంచి రెండోవిడత రైతు భరోసా నిధులను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోనే రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన తొలిపార్టీ కాంగ్రెస్ అని అన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించి ఏడాదిలోపే చేసి చూపించాం. 25.35 లక్షల మంది రైతుల ఖాతాల్లో రుణమాఫీ కింద రూ.22 వేల కోట్లు వేశాం. గత విడతలో రైతుభరోసా కింద 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్లు వేశాం. ఇవాళ రెండో విడతగా రూ.5,700 కోట్లకుపైగా రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. మిగతా రూ.3,300 మిగతా2లో...

# మేం అధికారంలోకి రాగానే.. హైడ్రాను పీకి చెరువులో పడేస్తాం..

● తెలంగాణ పునర్నిర్మాణానికి మరో యజ్ఞం ● రెండేండ్లలో అన్ని రంగాల్లో అధ్వానం ● బీఆర్ఎస్‌లో చేరిన జీవన్‌రెడ్డి ● పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియామకం ● జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభ నుంచే యుద్ధం : మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



**జగిత్యాల,ఏప్రిల్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రామ పంచాయతీలను నాశనం పట్టించారని.. మున్సి పాలిటీలను మురికి కూపం పట్టించారని కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మండిపడ్డారు. మరి ఏం సక్కగుందని ప్రశ్నిం చారు. అందుకే కాంగ్రెస్ పోవాలి.. బీఆర్ఎస్ రావాలి అని జీవన్ రెడ్డి వంటి సీనియర్ నాయ కులు అంటున్నారని తెలిపారు. వాళ్ల నోటి నుంచి వట్టిగానే ఆ మాట వస్తదా.. బాధ్యత లేకుండానే వస్తదా అని ప్రశ్నించారు. ఏం చూసినా సక్కగా లేకపోతే.. పొద్దున లేస్తే దోపిడి తప్ప ఇంకోటి లేకపోతే ఎందుకు ఈ పరిస్థితి వస్తుందని అడిగారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి నాశనం.. ఉద్యోగస్తులు ఆగం.. రిటైర్డ్ ఉద్యోగస్తులు ఆగం.. విద్యార్థుల జీవితం ఆగం.. ఆటో కార్మికుల జీవితాలు ఆగం.. ఎవరు సక్కగు న్నరు అని కేసీఆర్ అడిగారు. సంతృప్తిగా ఎవరు న్నారని అన్నారు. ఈ అందానికి బోడి ముండ హైడ్రాను తీసుకొచ్చారని ఎద్దేవా చేశారు. హైద రాబాద్‌లో హైడ్రా ఉందని.. నిజామా బాద్‌కు నిద్రా తీసుకొస్తామని పీసీసీ ప్రెసిడెంట్ ఒకరు చెబుతున్నారని మండిపడ్డారు. మిగతా2లో...



# 'హర్మూజ్'లో భారత నౌకలకు ఇండియన్ నేవీ అడ్వయిజరీ



**ఇరాన్,ఏప్రిల్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** హర్మూజ్ జలసంధిలో భారత జెండాతో ప్రయాణిస్తున్న రెండు నౌకలపై ఇరాన్ బలగాలు ఇటీవల కాల్పులు జరిపాయి. ఈ నేపథ్యంలో భారత జెండా కలిగిన నౌకలకు మన నౌకాదళం అడ్వయిజరీ జారీ చేసిందని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.

మిగతా2లో...

# ప్రజలకు సేవచేయడమే బాబు తపన

● కొడుకు అయినందుకు గర్విస్తున్నా... ● ఎక్స్ వేదికగా లోకేశ్ వెల్లడి

● టిడిపి కార్యాలయంలో ఘనంగా వేడుకలు



**అమరావతి,ఏప్రిల్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా ఆయన కుమారుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా వేదికగా హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేశారు.సోమవారం తన ఎక్స్ ఖాతాలో ఎమోషనల్ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'గౌరవనీయులైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి మిగతా2లో...

# కాళేశ్వరం పేరుతో కెసిఆర్ భారీ అవినీతి

● కాళేశ్వరంపై సీబీఐ విచారణ ఏమైంది? ● కేంద్రానికి సీఎం రేవంత్‌రెడ్డి సూటిప్రశ్న ● సీబీఐ విచారణకు ఆదేశించకపోతే ఆందోళన ప్రారంభిస్తాం ● ఆ భయంతోనే ఢిల్లీకి హరీశ్‌రావు పరుగు ● బ్యారేజీల పునరుద్ధరణకు కట్టుబడి ఉన్నాం ● ప్రాణహిత-చేవేళ్ల పూర్తిచేస్తాం

● మేడిగడ్డ బ్యారేజీని సందర్శించిన సీఎం..అధికారులతో సమీక్ష



**కాళేశ్వరం,ఏప్రిల్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై సీబీఐ విచారణకు రాష్ట్ర శాసనసభ తీర్మానం చేసి పంపినా, కేంద్రప్రభుత్వం స్పందించడంలేదని సీఎం ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. కేంద్రం తక్షణం సీబీఐ విచారణకు ఆదేశించకపోతే కాళేశ్వరం నుంచే ఆందోళన ప్రారంభి స్తామని హెచ్చరిం చారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని మేడిగడ్డ బ్యారేజిని ఆయన సందర్శించారు. అంతకుముందు కాళేశ్వరం దేవాలయాన్ని సందర్శించి పూజలు నిర్వహిం చారు. రూ.198 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మేడిగడ్డ బ్యారేజిను సందర్శించిన నేపథ్యంలో నేషనల్ డ్యాం సేఫ్టి ఏజెన్సీ, తదితర కేంద్ర ఏజెన్సీ ప్రతిని ధుల సమక్షంలో ప్రాజెక్టులో మిగతా2లో...



# దక్షిణ కొరియా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం

● అధ్యక్షుడు లీజె మ్యూంగ్‌తో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత్, దక్షిణ కొరియా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడుతున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ మూడు రోజుల పర్యటన కోసం భారత్ వచ్చారు. ఇరు దేశాల మధ్య సోమవారం పలు ఒప్పందాలు కుదిరాయి. అనంతరం నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల్లో మిగతా2లో...




# కావాలనే రేవంత్ సభకు పోటీ

- జగిత్యాల సభపై మండిపడ్డ పిసిసి చీఫ్

# తెచ్చుకున్న తెలంగాణను ఆగం చేశారు




# జమ్ముకాశ్మీర్‌లో ఘోర ప్రమాదం

- బస్సు బోల్తాపడి 15మంది మృతి



**శ్రీనగర్,ఏప్రిల్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** జమ్మూ కాశ్మీర్ కాగోర్ట్ సమీపంలోని రామ్‌నగర్- ఉదంపూర్ జాతీయ రహదారిపై బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 15 మంది ప్రయా ణికులు మరణించారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను

మిగతా2లో...

PCW తెలుగు దినపత్రిక
మంగళవారం 21 ఏప్రిల్ 2026

# కాళేశ్వరం పేరుతో కెసిఆర్ భారీ అవినీతి

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన లోపాలను సాంకేతికంగా విశ్లేషించారు. ఈ సందర్భంగా అంబటిపల్లిలోని ఎల్అండ్టీ గెస్ట్ హౌజ్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లా డారు. కాళేశ్వరం అవినీతిపై ప్రధాన నరేంద్రమోడీ, హోం మంత్రి అమిత్‌షా బీఆర్ఎస్ ప్రభుత్వానికి కాళేశ్వరం ప్రాజెక్టు ఏటీఎంగా మారిందని అనేక మార్లు మాట్లాడారని గుర్తుచేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కాళేశ్వరం అవినీతిపై మాట్లాడుతూ విచారణ బాధ్యతల్ని సీబీఐకి అప్పగిస్తే 48 గంటల్లో కేసీఆర్, హరీశ్‌రావులను జైల్లో పెడతామని ప్రగల్భాలు పలికారని చెప్పారు. ఈ క్రమంలో కాళేశ్వరం అవినీతిపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన 624 పేజీల నివేదికను శాసనసభ పూర్తిస్థాయిలో చర్చించి, సీబీఐ విచారణకు లేఖ రాసిందని తెలిపారు. ఆ లేఖ రాసి 9 నెలలు గడిచినా, ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం సీబీఐ విచారణకు ఎందుకు ఆదేశించలేదని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు కాళేశ్వరం అవినీతిపై జడ్జిమెంట్ రిజర్వు చేసి, ఈ నెల 22వ తేదీన తీర్పు ఇవ్వనుందనీ, దానితో హడావిడిగా హరీశ్‌రావు, వినోద్‌కుమార్ ఢిల్లీకి పరిగెత్తారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా సీబీఐ విచారణ చేపట్టకుంటే ఆందోళనకు దిగుతామని కేంద్రానికి లేఖ పంపిన నేపథ్యంలో, కేంద్రప్రభుత్వం ఎక్కడ విచారణకు ఆదేశిస్తుందోననే భయంతోనే హరీశ్‌రావు ఢిల్లీకి వెళ్లారని వివరించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకులను అడ్డుపెట్టుకుని విచారణ నుంచి తప్పించుకోవాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఆర్ఎస్ఎస్ నేతలతో కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారని చెప్పారు. రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి ఎన్నిసార్లు లేఖలు రాసినా, సీబీఐ విచారణపై స్పందించట్లేదన్నారు. గోదావరి జలాలను తెలంగాణ జిల్లాలకు తీసుకొచ్చి సస్యశామలం చేసేందుకు 1975లో ఆనాటి సీఎం జలగం వెంగళరావు, నాటి మహారాష్ట్ర సీఎం ఎస్‌బీ చౌహన్‌లతో ఒప్పందం చేసుకున్నారని తెలిపారు. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ప్రాణహిత చెవేళ్ల ప్రాజెక్టును రూ.35,800 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించారని గుర్తుచేశారు. రూ.11,750 కోట్లు ఖర్చు చేశాక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందనీ, ఆ తర్వాత ముఖ్యమంత్రి అయిన కేసీఆర్ ఊరు, పేరు మార్చి అంచనా వ్యయాలను పెంచి తుమ్మిడిహెట్టి వద్ద నిర్మించాల్సిన ప్రాజెక్టును కాళేశ్వరం వద్దకు తీసుకొచ్చారని చెప్పారు. ఈ క్రమంలో అతి తెలివి తేటలకు పోయి బీఆర్ఎస్ నేతలు సమీపంలోనే బహిరంగసభ ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. జీవన్‌రెడ్డి చేరిండు... జీవన్‌టోన్ దొరికిందనీ, కండలు పెరుగుతా యని భావించిన బీఆర్ఎస్ నేతలు ఆకస్మికంగా ఢిల్లీకి ఎందుకు పరుగులు పెట్టారని ప్రశ్నిం చారు. బీజేపీ నేతల కాళ్లు మొక్కి విచారణ నుంచి తప్పించుకోవడానికే హరీశ్‌రావు ఢిల్లీకి పోయారని ఎద్దేవా చేశారు. తుమ్మిడిహెట్టి వద్ద బీఆర్ఎస్ ఆపిన ప్రాజెక్టును పూర్తిచేసి ప్రాణహిత నుంచి చేవేళ్లకు గోదావరి జలాలను తీసుకొస్తామన్నారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును హరీశ్‌రావు నిక్కరు తొడుక్కోక ముందే కాంగ్రెస్ ప్రారంభిం చిందన్నారు. సమావేశంలో నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఐటీ పరిశ్రమశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ తదితరులు పాల్గొన్నారు. **కాళేశ్వర క్షేత్ర పునర్నిర్మాణం..** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానాన్ని అత్యద్భుత ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేసింది. సోమవారం క్షేత్ర పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, రూ.198 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఆలయ పునరాభివృద్ధి పనులకు, అలాగే రూ.3.70 కోట్లతో నిర్మించనున్న నూతన బస్టాండ్ భవనానికి భూమిపూజ చేసి శిలాఫలకాలను ఆవిష్కరించారు.

# కల్వకుంట్ల కుటుంబానికి కాలం చెల్లింది

(మొదటి పేజీ తరువాయి)

కోట్లు వచ్చే నెలలో రైతుల ఖాతాల్లో వేస్తాం. రాష్ట్రంలో 3.5 కోట్ల మంది పేదలకు సన్నబియ్యం ఇస్తున్నాం. పేదలకు సన్న బియ్యం ఇవ్వాలనే ఆలోచన గతంలో ఎవరికైనా వచ్చిందా? అన్నారు. గతంలో వైఎస్ఆర్-డి.శ్రీనివాస్ జోడీ కాంగ్రెస్‌ను వరుసగా ఎలా గెలిపించిందో, ఇప్పుడు తాను, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కలిసి రెండోసారి కాంగ్రెస్‌ను విజయతీరాలకు చేరుస్తామని ఆయన శపథం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే సుప్రీం అని, వారిచ్చిన తీర్పును గౌరవించకుండా కేసీఆర్ ఇంకా అహంకారంతో మాట్లాడటం ఆయన భ్రమలకు నిదర్శనమని రేవంత్ మండిపడ్డారు. కేసీఆర్ వ్యాఖ్యలు 'చిల్లర మాటలు' అంటూ కొట్టిపారేసిన సీఎం, రాష్ట్ర ప్రజలు కల్వకుంట్ల కుటుంబాన్ని ఎప్పటికీ క్షమించరని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులే తమను మళ్లీ గెలిపిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి కాలం చెల్లిందని, ఇకపై తెలంగాణ గడ్డపై కాంగ్రెస్ హవా మాత్రమే కొనసాగుతుందని రేవంత్ రెడ్డి కార్యకర్తల సాక్షిగా ప్రకటించారు. విపక్షాల విమర్శలకు తాము చేసే అభివృద్ధే సమాధానం చెబుతుందని, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. రైతు భరోసా రెండో విడత నిధులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విడుదల చేశారు. 40 లక్షల మంది రైతులకు రైతు భరోసా ఇస్తున్నామని స్పష్టం చేశారు. రైతు సంక్షేమం.. కాంగ్రెస్ నినాదమే కాదు, విధానమని ఉద్ఘాటించారు. పంటలకు గిట్టుబాటు ధర తీసుకొచ్చిందే కాంగ్రెస్ అని వ్యాఖ్యానించారు. వరికి రూ.500 బోనస్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని నొక్కిచెప్పారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పర్యటించారు. అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా కూడా ఊడగొడతామని హెచ్చరించారు. కాళేశ్వరంలో రూ.లక్ష కోట్లు ముంచారని ఆగ్రహించారు. కేసీఆర్‌కు ఉరి వేసినా తప్పులేదని హెచ్చరించారు. వరుస ఎన్నికల విజయంతో ఆయనకు ఘోరీ కట్టామని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో తేల్చుకుందాం.. దమ్ముంటే రావాలని సవాల్ విసిరారు. ప్రజాపాలనో.. పాపాల భైరవుడో తేల్చుకుందామని వార్నింగ్ ఇచ్చారు. బీఆర్ఎస్ ఘోరీపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. 2034 వరకు కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యకర్తల సాక్షిగా ఇదే తన సవాల్ అని పేర్కొన్నారు. ప్రజాపాలన ఎందుకు పోవాలో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి చెప్పాలని ప్రశ్నించారు. పేదలకు సన్నబియ్యం ఇస్తున్నందుకు ప్రజాపాలన పోవాలా? అని నిలదీశారు. కేసీఆర్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇచ్చారా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కేసీఆర్ హయాంలో రూ.20 లక్షల కోట్లు ఖర్చు చేశారు కానీ 20 వేల ఇళ్లు కూడా ఎందుకు కట్టలేదని నిలదీశారు. 4.5 లక్షల ఇళ్లు ఇచ్చినందుకు ప్రజాపాలన పోవాలా? అని ప్రశ్నించారు. జీవన్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వనందుకు ప్రజాపాలన పోవాలా? అని నిలదీశారు. ప్రజాపాలన పోవాలి.. పాపాల భైరవుడు రావాలని జీవన్‌రెడ్డి అంటున్నారని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజలు గడీల పాలన పోవాలనే కాంగ్రెస్ పాలన తెచ్చుకున్నారని ప్రస్తావించారు. జీవన్‌రెడ్డి మాజీ సీఎం ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి నాదెండ్లతో జతకట్టారని విమర్శించారు. జగిత్యాల కాంగ్రెస్ కార్యకర్తలు జీవన్‌రెడ్డిని పల్లకీపై మోశారని ప్రస్తావించారు. తమ ప్రభుత్వం గడీలకు ఊడిగం చేయాలా? అని ప్రశ్నించారు. గతంలో ఆడబిడ్డలు బతుకమ్మ చీరలు కట్టి పండుగ చేసుకున్నారా? అని నిలదీశారు. కేసీఆర్ హయాంలో పేదలకు సన్నబియ్యం ఇవ్వాలని ఎప్పుడైనా ఆలోచించారా..? అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. వాస్తు బాగా లేదని బాగున్న సచివాలయం కూల్చి కొత్తగా కట్టుకున్నారు. బిడ్డ, కొడుకు, తండ్రి ఇలా తలో ఫామ్‌హౌస్ కట్టుకున్నారు. పేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వాలనే ఆలోచన ఏనాడైనా వచ్చిందా? పేదలు.. దొరల గడీల ముందు ఊడిగం చేస్తూ అలాగే ఉండాలని భావించారు. పేదలు కట్టుకోవడానికి పనికిరాని బతుకమ్మ చీరలు పంచారు. వేములవాడకు రూ.100 కోట్లు ఇస్తానని ప్రకటించి.. పదేళ్లలో ఒక్క రూపాయి ఇవ్వలేదు. కేసీఆర్.. నీ ప్రతిపక్ష హోదా ఊడగొట్టకపోతే నా పేరు మార్చుకుంటా. కార్యకర్తల సాక్షిగా ఇదే నా సవాల్. 2029లో నువ్వో.. నేనో తేల్చుకుందాం' అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# తెచ్చుకున్న తెలంగాణను ఆగం చేశారు

**● ప్రజల ఆశలపై మట్టి కొట్టారు ● అవినీతి అక్రమాలతో నట్టేట ముంచారు ● హరీష్ రావు విమర్శలపై మండిపడ్డ మంత్రి తుమ్మల**

**ఖమ్మం,ఏప్రిల్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** గత పది సంవత్సరాలు ప్రజలు తెచ్చుకున్న తెలంగాణలో ప్రజల ఆశలపై మట్టి కొట్టి మన్ను పోశారని బిఆర్ఎస్‌పై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. రాజకీయ పార్టీలను మోసం చేసి, ప్రజలను వంచించి, వ్యవస్థలను దోచుకున్నారని విమర్శించారు. అవినీతి, అక్రమాలతో రాష్ట్రాన్ని రావణ కాష్టం చేశారని మండిపడ్డారు. ఈ మేరకు మాజీ మంత్రి హరీశ్ రావుపై మంత్రి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. అన్ని రాజకీయ పార్టీల విలువలను కాదని, పూర్వీకుల మాట పక్కన పెట్టి అహంకారంతో, దౌర్జన్యంతో పాలన చేశారని మంత్రి అన్నారు. ఒక్కొక్కరిపై వందల కేసులు పెట్టి, కబ్జా కోరులు కబ్జా చేసిన స్థలంలో మీటింగ్ పెట్టి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని తుమ్మల వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌లో కాలేశ్వరరావు అనే హరీశ్ రావు రాజకీయ భవిష్యత్తు అంధకారం లో ఉందని, ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో మాజీ మంత్రి మాట్లాడుతున్నారని విమర్శించారు. టీఆర్ఎస్‌లో గతంలో జరిగిన, ప్రస్తుతం జరుగుతున్న అవమానాలతో ఆయన మానసిక స్థితి సరిగా లేదన్నారు. హరీశ్ రావు మానసిక వేధనతో బాధపడుతున్నారని, అది దౌర్భాగ్యమో లేక మరేదైనా కావచ్చని మంత్రి అన్నారు. ఆయనకు ఒక్కటే పని.. ఎక్కడికి వెళ్లినా ఒకే ఆవు కథ, ఒకే రికార్డింగ్ క్యాసెట్ వినిపించడమని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పదవి పోయిన బాధలో, అస్తిత్వంతో టీఆర్ఎస్ నాయకులు ఇతర పార్టీలను విమర్శిస్తున్నారని తుమ్మల తెలిపారు. 'మీ అహంకారంతో రాష్ట్రంలో వ్యవస్థలను సర్వనాశనం చేశారు. మీరు, మీ కుటుంబం, మీ తాబేదారులు రాష్ట్రాన్ని దోచుకున్నారు' అని ఆరోపించారు. ప్రజలు అధికారానికి దూరం పెట్టినా బీఆర్ఎస్‌కు బుద్ధి రాలేదని విమర్శించారు. సీతారామ సాగర్ ప్రాజెక్టు గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్ లేదన్నారు. 'సీతారామ నా రాజకీయ ఆకాంక్ష.. నా జీవిత లక్ష్యం' అని స్పష్టం చేశారు. పూజ్యులు రాజశేఖర్ రెడ్డి దుమ్ముగూడెం పేరుతో పనులు చేపట్టారని.. ఆయన మరణానంతరం ఆగిపోయిందని చెప్పారు. కేంద్రం, సీడబ్ల్యూసీ అనుమతి లేకుండా రూ.8 వేల కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. బ్యాలెన్స్ రిజర్వాయర్ ఉండాలంటే కాదని.. గోదావరినే రిజర్వాయర్‌గా చూపించారని ఆయన అన్నారు. బీఆర్ఎస్ చేపట్టిన ప్రాజెక్ట్ డిజైన్ లోపభూయిష్టంతో, కమీషన్ల కోసం అవసరమైన పనులు మాత్రమే చేపట్టారని మంత్రి విమర్శించారు. తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి వంద కోట్లతో గోదావరి జలాలను వైరా రిజర్వాయర్‌లో నింపామన్నారు. సత్తుపల్లి టన్నెల్‌కు రేవంత్ రెడ్డి రూ.1500 కోట్లు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. కనీసం హెడ్ వర్క్స్ లిఫ్ట్ కూడా బీఆర్ఎస్ పూర్తి చేయలేకపోయిందని.. వారి నిర్వాకంతో జూలూరుపాడు టన్నెల్‌కు ఫారెస్ట్ క్లియరెన్స్ తీసుకురావాల్సి వస్తోందని చెప్పారు. ఎన్నికల ముందు వందల పనులకు శంకుస్థాపన చేసి ప్రజలను మోసం చేశారని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి పెద్ద మనస్సుతో ఆ పనులన్నీ పూర్తి చేయిస్తున్నారని వివరించారు. హరీశ్ హెల్త్ మినిస్టర్‌గా తన పోర్ట్‌ఫోలియోలో సీఎం రిలీఫ్ ఫండ్ దండుకున్నారని, చివరకు దళిత బంధు కూడా దోచుకున్నారని ఆరోపించారు.

# సిఎం రేవంత్‌తో నార్వే బృందం భేటీ



**హైదరాబాద్,ఏప్రిల్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నార్వే రాయబారి హెచ్.ఈ. మే-ఎలిన్ స్టెనర్ ప్రతినిధి బృందం కలిసింది. జూబ్లీ హిల్స్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసినట్లు తెలపింది. తెలంగాణ అభివృద్ధి, పెటటుబడులు తదితర పలు అంశాలు ప్రస్తావనకు వచ్చాయి.

## దక్షిణ కొరియా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం

(మొదటి పేజీ తరువాయి)

ఇది కీలక ముందడుగు అని అన్నారు. భారత్, దక్షిణ కొరియా మధ్య సంబంధాలు కేవలం వాణిజ్యానికి మాత్రమే పరిమితం కాకుండా టెక్నాలజీ, రక్షణ, షిప్ బిల్డింగ్, ఎనర్జీ వంటి విభిన్న రంగాల్లో విస్తరిస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు. చిప్స్ నుంచి షిప్స్ వరకు, ట్యాలెంట్ నుంచి టెక్నాలజీ వరకు, ఎంటర్‌టైన్‌మెంట్ నుంచి ఎనర్జీ వరకు.. ఇలా వివిధ రంగాల్లోని అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా దక్షిణ కొరియాతో భాగస్వామ్యం చేసుకుంటున్నట్టు తెలిపారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య సుమారు 27 బిలియన్ డాలర్లుగా ఉన్న వాణిజ్యాన్ని 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ప్రధాని తెలిపారు. పలు కీలక ఒప్పందాలు కూడా కుదిరాయి. ముఖ్యంగా పారిశ్రామిక రంగం, టెక్నాలజీ, ఎనర్జీ, క్రిటికల్ మిన రల్స్ వంటి రంగాల్లో పరస్పరం సహకరించుకునేందుకు ఇరు దేశాలు అంగీకరించాయి. అలాగే ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం కోసం రెండు దేశాలు కలిసి పనిచేస్తాయని మోదీ తెలిపారు.

## 'హర్మ్యూజ్'లో భారత నౌకలకు ఇండియన్ నేవీ అడ్వయిజరీ

(మొదటి పేజీ తరువాయి)

లారక్ ఐలాండ్‌కు దూరంగా ఉండాలని, తమ నుంచి ఆదేశాలు వచ్చిన తర్వాతే హర్మ్యూజ్‌లో ప్రయాణించాలని నేవీ పేర్కొన్నది. ఆ జలసంధిని దాటేందుకు వేచి ఉన్న నౌకల భద్రతను నిర్ధారించేందుకే ఈ సూచనలని తెలిపింది. లారక్ ద్వీపం హర్మ్యూజ్‌కు సమీపంలో ఉంటుందని చెప్పింది. యుద్ధం ప్రారంభమైన దగ్గరి నుంచి 11 నౌకలు ఈ జలమార్గాన్ని దాటాయి. ఈ జలసంధిని దాటిన చివరి ట్యాంకర్ దేశ్ గరిమ. అదేరోజు జగ్ అర్ణవ్, సన్మార్ హెరాల్డ్ ఈ మార్గంలో ప్రయాణిస్తుండగా.. ఇరాన్ బలగాలు కాల్పులు జరిపాయి. ఈ ఘటనను విదేశాంగశాఖ ఖండించిన సంగతి తెలిసిందే. భారత్‌లోని ఇరాన్ రాయబారి మహమ్మద్ ఫతాలీని పిలిపించి ఈ ఘటనపై నిరసనను తెలియజేసింది. గతంలో తమ దేశానికి బయల్దేరిన అనేక నౌకల సురక్షిత ప్రయాణానికి ఇరాన్ సహకరించిందని ఈ సందర్భంగా గుర్తుచేసింది.

## ప్రజలకు సేవచేయడమే బాబు తపన

(మొదటి పేజీ తరువాయి)

పుట్టినరోజు శుభాకాంక్షలు. ఆయన స్ఫూర్తిదాయకమైన నాయకుడు. ఆయనను 'నాన్న' అని పిలిచే అదృష్టం నాకు ఉందని అన్నారు. ఏళ్లు గడిచే కొద్దీ ప్రజాసేవపై చంద్రబాబు తపన మరింత బలపడుతోంది. అనుభవం, దూరదృష్టితో ముందుండి నడిపిస్తున్న తీరు ఆదర్శప్రాయం. కష్టసమయంలో పట్టుదల, ప్రజల పట్ల అంకితభావం మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. చంద్రబాబు ఎల్లప్పుడు ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నా' అని లోకేశ్ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ కార్యకర్తలు, అభిమానులు ఘనంగా సంబరాలు చేసుకున్నారు. కేక్ కటింగ్, అన్నదానం, రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించి తమ నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియా వేదికగా కూడా సీఎంకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో టీడీపీ శ్రేణులు వివిధ సేవా కార్యక్రమాలు, సంబరాలతో చంద్రబాబు జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, వర్ల రామయ్య, టీడీ జనార్ధన్ కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం పుట్టినరోజు వేడుకల్లో పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు 76 కేజీల కేక్ కట్ చేశారు. సీఎం చంద్రబాబుకు బర్త్‌డే విషెస్ తెలియజేస్తూ రెండు ప్రత్యేక పాటలను ఆవిష్కరించారు.

## మేం అధికారంలోకి రాగానే.. హైడ్రాను పీకి చెరువులో పడేస్తాం..

(మొదటి పేజీ తరువాయి)

రేపు జగిత్యాలకు జిడ్రా అంటాడని సెటైర్ వేశారు. మీకేం కావాలి.. పేదోళ్ల కొంపలు కూల్చడమేనా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో మూడున్నర లక్షల మందికి ఎక్కడ ఉంటే అక్కడే పట్టాలిచ్చామని కేసీఆర్ గుర్తుచేశారు. కానీ ఇవాళ ఏం కూలగొడుతున్నారని మండిపడ్డారు. పిల్లలను పుస్తకాలు కూడా తీసుకోనివ్వరా.. అంత ఎగిర్తమా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ వచ్చేది ఖాయమని తెలిపారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన మొట్టమొదటి రోజుల్లోనే హైడ్రాను ఎత్తి అవతల పడేస్తామని హామీ ఇచ్చారు. మొదటి సంతకంతోనే హైడ్రాను తీసి చెరువులో పడేస్తామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో 46వేల చెరువులు మంచిగా చేశామని.. కానీ ఒక్క గుడిసె కూడా కూలగొట్టలేదని స్పష్టం చేశారు. మూసీ అని గరీబోళ్లను ఏడిపిస్తున్నారని కేసీఆర్ మండిపడ్డారు. పొద్దున లేస్తే నిద్రపోకుండా, వారి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 15 వేల ఇళ్లు కూలగొడతామని అంటున్నారని.. అది ధర్మమేనా అని ప్రశ్నించారు. మూసీని మంచిగ చేయాల్సిందేనని.. కానీ ఇళ్లు కూలగొట్టుడు ఎందుకని నిలదీశారు. భూములు కబ్జా పెట్టే రియల్ ఎస్టేట్ దందా తప్ప అందులో ఏమీ లేదని అన్నారు. ఈజీగా చేయగలిగిన దాన్ని నాశనం పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఏది చూసినా కూడా ఒకరకమైన దోపిడీ, ఒకరకమైన గుండాగిరి, అరాచకంతో ముందుకెళ్తున్నారే తప్ప.. ప్రజా సంక్షేమాన్ని కాంక్షించి ఒక్క స్కీమ్ కూడా తీసుకురాలేదనిమండిపడ్డారు. ఇరిగేషన్ ప్రాజెక్టులను పండబెట్టిండ్రని.. ఏం రోగమని కేసీఆర్ ప్రశ్నించారు.

## జమ్ముకాశ్మీర్‌లో ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్య చికిత్స కోసం వారిని ఉదంపూర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఈ ప్రమాద ఘటనపై సమాచారం అందుకోగానే జిల్లా ఉన్నతాధికారులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అతివేగం కారణంగా బస్సు డ్రైవర్ నియంత్రణ కోల్పోవడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రత్యక్ష సాక్ష్యులు వెల్లడించారు. సోమవారం రామ్‌నగర్ నుంచి ఉదంపూర్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాద ఘటనపై ఉదంపూర్ జిల్లా ఉన్నతాధికారులతో స్థానిక ఎంపీ, కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ స్వయంగా ఫోన్ చేసి మాట్లాడారు. ఈ ప్రమాదంపై ఆయన ఆరా తీశారు. క్షతగాత్రులను మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. తీవ్రంగా గాయపడిన వారికి అత్యవసర వైద్య సహాయం కోసం ఎయిర్ అంబులెన్స్ ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. మరోవైపు జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఈ ప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధితులకు సాధ్యమైన మేరకు అన్ని సహాయ సహకారాలు అందించాలని జిల్లా ఉన్నతాధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు.

## కావాలనే రేవంత్ సభకు పోటీ

**హైదరాబాద్,ఏప్రిల్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి రైతుసభకు పోటీగా కేసీఆర్ సభ పెట్టారని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. రేవంత్ సభ 20 రోజుల ముందే ఫిక్స్ అయిందని గుర్తు చేశారు. కేసీఆర్‌కి మాది కౌంటర్ ప్రోగ్రాం కాదని కుండబద్దలు కొట్టారు. ఆశల పల్లకిలో ఊరేగించడం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కి అలవాటేనంటూ వ్యంగ్యంగా అన్నారు. జీవన్ రెడ్డికి కేసీఆర్ ఏం ఆశలు చూపించారో అంటూ ఎద్దేవా చేశారు. కేసీఆర్ అనే పులి ఫాం హౌస్‌కే పరిమితమైందని విమర్శించారు. పులి తిన్న ఆవుల గురించి బయటపెడతామని ఆయన స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్‌లో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. కేసీఆర్‌ను దగ్గర నుంచి చూస్తేనే జీవన్ రెడ్డికి ఆయన కథేమిటనేది అర్థమవుతుందన్నారు. జీవన్ రెడ్డి చేస్తున్న విమర్శలు ఆయన ఎమ్మెల్యే, ఎంపీగా పోటీ చేసినప్పుడు కనిపించ లేదా? అని ఆయన్ని సూటిగా ప్రశ్నించారు. మేడిగడ్డలో కేసీఆర్ చేసిన మోసాలపై జీవన్ రెడ్డే తమకు పాఠాలు చెప్పారని ఈ సందర్భంగా టీ పీసీసీ చీఫ్ గుర్తు చేసుకున్నారు. అలాంటి జీవన్ రెడ్డి ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీకి కోరస్ ఇస్తున్నాడని విమర్శించారు. గతంలో కేకే, డీఎస్ లాగే జీవన్ రెడ్డి కూడా బాధపడుతారని చెప్పారు. రేవంత్ రెడ్డిని తెలంగాణ ప్రజలు కోరుకున్నారని స్పష్టం చేశారు.

# ప్రజా దర్బార్ కార్యక్రమం



**నేడు మంగళవారం మంగపేట మండలంలో ప్రజా దర్బార్ కార్యక్రమం: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ములుగు జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ప్రజల సమస్యలను స్థానికంగానే తెలుసుకొని పరిష్కరించే విధంగా గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.మంగపేట మండలం మల్లూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఉదయం 9 గంటలకు, మంగపేట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉదయం 10:30 గంటలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేరుగా ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కార మార్గం చూపడానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సమక్షంలో మంగపేట మండలంలోని మల్లూరు, మంగపేట గ్రామాలలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, రెండు గ్రామాల పరిధిలోని ఫిర్యాదుదారులు తమ స్థానిక సమస్యలు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన విన్నపాలను ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని ఆయన తెలిపారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ సమస్యలపై దరఖాస్తులను అందజేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు.ప్రజా దర్బార్ కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా ఎస్పీ, డిఎఫ్ఓ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, ఆర్డీఓ, అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని శాఖల ఇంజనీరింగ్ ఉన్నత అధికారులు, సంబంధిత మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తప్పనిసరిగా హాజరు కావాలని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

## పరకాల 22వ వార్డులో కాలేజీ గ్రౌండ్ సమస్యలపై కౌన్సిలర్ అల్లే దశరథం పరిశీలన



**పరకాల, ఏప్రిల్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణం 22వ వార్డులోని కాలేజీ గ్రౌండ్‌ను స్థానిక కౌన్సిలర్ అల్లే దశరథం ఆదివారం సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. వాకర్స్ మరియు క్రీడాకారుల నుండి వచ్చిన విజ్ఞప్తి మేరకు ఈ పర్యటన చేపట్టారు.ఈ సందర్శనలో తోటి కౌన్సిలర్లు పోరండ్ల మౌనిక-వేణు, గూడేల్లి సదన్, పాలకుర్తి శీను, పసుల లావణ్య-రమేష్, సుధమల రమేష్ (ఆర్టిస్టు రమేష్) అలాగే 22వ వార్డు అధ్యక్షుడు కేశబోయిన అజయ్ కుమార్ పాల్గొన్నారు.**గుర్తించిన ప్రధాన సమస్యలు:** గ్రౌండ్‌లో పశువులు తిరగడం వల్ల వాకింగ్‌కు వచ్చే ప్రజలు, క్రీడాకారులకు ఇబ్బందులు కలుగుతున్నాయిడిగ్రీ కళాశాల నిర్మాణం అనంతరం మిగిలిన మట్టి కుప్పలు గ్రౌండ్‌లో పేరుకుపోయి వినియోగానికి ఆటంకంగా మారాయి ఈ సందర్భంగా కౌన్సిలర్ అల్లే దశరథం మాట్లాడుతూ, వాకర్స్ మరియు క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మట్టి కుప్పలను త్వరితగతిన తొలగించేలా మున్సిపల్ చైర్మన్, కమిషనర్ దృష్టికి తీసుకెళ్తామని, అలాగే పశువుల సమస్యను కూడా శాశ్వతంగా పరిష్కరిస్తామని తెలిపారు.సమస్యపై స్పందించి తమతో కలిసి వచ్చిన తోటి కౌన్సిలర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వన్ ఆసుపత్రి అనుమతిని రద్దు చేయండి

**ఆరోగ్యశ్రీనీ ఆదాయ వనరుగా మార్చుకొని, కార్పొరేట్ ముసుగులో అక్రమ వసూళ్ల దందాకు తెరలేపారు**

**ప్రయివేటు ఆసుపత్రుల ఆరోగ్యశ్రీ బిల్లులపై ఏసీబీ లేదా విజిలెన్స్ విచారణ జరిపించాలి**

**ప్రజావాణిలో ఎంఐఎం నాయకులు లింగంపల్లి శ్రీనివాస్, అన్నేమల్ల సురేశ్ కలెక్టర్ కు ఫిర్యాదు**





**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 20(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆరోగ్యశ్రీని ఆదాయ వనరుగా మార్చుకొని నగరంలోని పలు కార్పొరేట్ ఆసుపత్రుల యజమాన్యాలు, సరైన వైద్యం అందించకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, వీరిపై ఏసీబీ లేదా విజిలెన్స్ విచారణ జరిపించాలని, నగరంలోని కోర్టు రోడ్డు లో గల వన్ ఆసుపత్రితో పాటు మరికొన్ని ప్రయివేటు ఆసుపత్రులలో తనిఖీలు నిర్వహించి, వారి అనుమతిని రద్దు చేసి, తక్షణమే సీజ్ చేయాలని కోరుతూ ఎంఐఎం మాజీ కార్పొరేటర్ లింగంపల్లి శ్రీనివాస్, నాయకుడు అన్నేమల్ల సురేశ్ లు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. నగరంలోని కోర్టు రోడ్డులో గల వన్ హాస్పిటల్ యాజమాన్యం మరియు ఆ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యంతో గత వారం రోజుల క్రితం ఇద్దరు వేములవాడ వాసులు చనిపోయారన్నారు. వన్ హాస్పటల్ యాజమాన్యం మానవత్వాన్ని పూర్తిగా దెబ్బ తీసే విధంగా వ్యవహరించిందని ఆరోపించారు. వైద్యుల నిర్లక్ష్యంతో క్రమేపి వన్ హాస్పిటల్ లో వైద్యం వికటిస్తూ చనిపోయే వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుందని, కేవలం ఆరోగ్యశ్రీ పేరుతో జిల్లాలోని పలు ప్రాంతాల్లో తమ మార్కెటింగ్ ఏజెంట్ల ద్వారా ఉచిత వైద్యం పేరుతో ప్రజలను ఆకర్షిస్తూ వైద్యం పేరుతో కాజేయడమే లక్ష్యంగా, వైద్యం కోసం వచ్చిన వారి నుండి, వివిధ చికిత్సలు మరియు టెస్టులు ఆరోగ్యశ్రీ పరిధిలోకి రావు అంటూ అక్రమంగా డబ్బులు చేస్తున్న వ్యవహారానికి ఈ వన్ ఆసుపత్రి తో పాటు నగరంలోని పలు కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఇదే వ్యవహారం జరుగుతోందన్నారు. సాహేబ్ బి మృతి అంశంపై కరీంనగర్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఈఆసుపత్రి యాజమాన్యంపై, వైద్యులపై కేసు నమోదు అయిందన్నారు. ఆరోగ్యశ్రీ బిల్లుల కుంభకోణం జరుగుతోందని జిల్లా కలెక్టర్ స్పందించి ఏసీబీ లేదా విజిలెన్స్ అధికారుల చేత ఖచ్చితమైన విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఈ వన్ ఆసుపత్రితో పాటు కార్పొరేట్ ముసుగు వేసుకున్న ఆసుపత్రులలో తనిఖీలు నిర్వహించి, సదరు ఆసుపత్రుల అనుమతులను రద్దు చేయాలని, ప్రజల ప్రాణాలు పోకుండా రక్షణ కల్పించాలని కోరారు. వన్ ఆసుపత్రి ఎం.డి తో పాటు ఈఆపరేషన్లో పాల్గొన్న వైద్యులందరిపై హత్య కేసు నమోదు చేయాలని ఫిర్యాదు లో పేర్కొన్నారు.

## "ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరకాలలో బి.ఎస్సి డైరీ సైన్స్ అండ్ టెక్నాలజీ, బి.ఎస్సీ పౌల్ట్రీ సైన్స్ ఉపాధి కల్పన కోర్సులకు అనుమతి

- కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి.సంతోష్ కుమార్





**పరకాల, ఏప్రిల్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరకాలలో 2026-27 సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని కళాశాలలో ప్రస్తుతం ఉన్నటువంటి బీఎస్సీ, బి.జెడ్.సి, బి.జెడ్.సిఎస్, ఎం.పీ.సీ, ఎం.పీ.సీఎస్, బి.ఏ, బీ.కాం జనరల్ మరియు. కంప్యూటర్ సైన్స్ కోర్సులతోపాటు ఈ సంవత్సరం నూతనంగా ఉపాధి కల్పన కోర్సులైన బి.ఎస్సి డైరీ సైన్స్ అండ్ టెక్నాలజీ మరియు బి.ఎస్సీ పౌల్ట్రీ సైన్స్ కోర్సులకు అనుమతి లభించిందని, పై కోర్సులలో చేరడానికి ఆసక్తికర విద్యార్థిని విద్యార్థులు దోస్త్ ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని అడ్మిషన్ పొందాలని. కళాశాల నూతన భవనం కూడా త్వరలో అధునాతన సౌకర్యాలతో అందుబాటులోకి రానుందని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి.సంతోష్ కుమార్ పేర్కొన్నారు.

# మన ఊరు మన బాధ్యత" అర్రైవ్, ఆలైవ్"కార్యక్రమం

**సుధనపల్లి గ్రామం స్ఫూర్తిదాయకంగా నిలవాలి: ఎస్పీ డా. శబరీష్,**











**సిరోల్ ఏప్రిల్ 20(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మండలం సుధనపల్లి గ్రామంలో సోమవారం రోజున రోడ్డు భద్రత, సీసీ కెమెరాల ఏర్పాటుతో గ్రామ రక్షణ, గంజాయి నిర్మూలనతో యూవత శ్రేయస్సుకు ప్రతీకగా నిలిచిన "మన ఊరు మన బాధ్యత"అర్రైవ్ – అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ డా. శబరిష్ ముఖ్య అతిధిగా , తొర్రూర్ డీఎస్పీ కృష్ణ కిషోర్ , మరిపెడ సీఐ పవన్ కుమార్, సీరోల్ ఎస్.ఐ సంతోష్ పాల్గొని గ్రామ ప్రజలకు దిశానిర్దేశం చేశారు.కార్యక్రమం ప్రారంభంలో సుధనపల్లి గ్రామ ప్రవేశం నుంచి గ్రామలోకి జిల్లా ఎస్పీ డా. శబరిష్ స్వయంగా హెల్మెట్ ధరించి గ్రామ సర్పంచ్, ప్రజలతో కలిసి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ ద్వారా రోడ్డు భద్రతపై స్పష్టమైన సందేశాన్ని అందించారు.అనంతరం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మరిపెడ సీఐ పవన్ కుమార్ రోడ్డు ప్రమాదాల దృశ్యాలను చూపిస్తూ హెల్మెట్ ధరించడం ఎంత ముఖ్యమో వివరించారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు అవసరం, గంజాయి వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలు గురించి యువతకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా వీడియోలు, అవగాహన పాటలను ప్రదర్శించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ మాట్లాడుతూ…సుధనపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే దిశగా మూడు కీలక తీర్మానాలను గ్రామం లో పాటిస్తునందుకు సంతోషం వ్యక్తం చేసారు. ప్రతి ద్విచక్ర వాహనదారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, గ్రామ భద్రత కోసం సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, గంజాయి వంటి మత్తు పదార్థాలను పూర్తిగా నిర్మూలించి గ్రామాన్ని వ్యసన రహితంగా మార్చాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ నీలం వెంకన్న సహకారంతో 150 మంది ద్విచక్ర వాహనదారులకు ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేయడం పై ఎస్పీ గ్రామ సర్పంచ్ ను అభినందించారు.సైకిల్ వినియోగదారులకు రేడియం స్టిక్కర్లు అందించారు.. గ్రామ యువతకు, స్కూల్ పిల్లలకు క్రీడా సామగ్రి పంపిణీ చేసి, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించారు.గంజాయి వినియోగం లేదా రవాణాపై సమాచారం అందించిన వారికి ₹5000 వరకు నగదు బహుమతి అందజేస్తామని ప్రకటించి ప్రజల్లో బాధ్యతాభావాన్ని పెంపొందించారు.గ్రామ సర్పంచ్ నీలం వెంకన్న, ఉపసర్పంచ్ పాలకవర్గం చేసిన కృషిని జిల్లా ఎస్పీ ప్రశంసించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పోలీసుల సూచనలను పాటిస్తూ సుధనపల్లిని సురక్షిత, ఆరోగ్యకర, మత్తుమందుల రహిత గ్రామంగా మార్చేందుకు సంకల్పం వ్యక్తం చేశారు.

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే ..




**కమలాపూర్,ఏప్రిల్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** కమలాపూర్ మండలం శనిగరం గ్రామంలోని విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్లో సోమవారం ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వార్షిక ఫలితాల ప్రోగ్రెస్ కార్డ్స్ అందజేశారు. అనంతరం స్కూల్ కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపాల్ ఐలా భాస్కర్ మాట్లాడుతూ.. ఈ పోటీ ప్రపంచానికి అనుగుణంగా మా పాఠశాల బోధన, విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించే విధంగా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, విద్యా ర్థుల తల్లిదండ్రుల సహకారం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సుమలత, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## గోశాలకు పశుగ్రాసం అందించిన మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు దంపతులు



**కల్లూరు, ఏప్రిల్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :**కల్లూరులోని వేణుగోపాల స్వామి దేవాలయంలో ఉన్న గోశాలకు తల్లాడ మండలం నూతనకల్లు గ్రామ మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు దంపతులు పశుగ్రాసాన్ని ఉచితంగా పంపిణీ చేశారు. సోమవారం సుమారు 100 కట్టల పశుగ్రాసాన్ని ట్రాక్టర్ ద్వారా ఆయన అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య గతంలో గోశాలకు ఉచితంగా పశు గ్రాసాన్ని అందించారని, దాన్ని స్ఫూర్తిగా తీసుకొని తాను కూడా కల్లూరు దేవాలయంలో గోశాలకు ఉచితంగా ఒక ట్రాక్టర్ పశుగ్రాసాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. తన వ్యవసాయ పొలంలో ఉన్న పశుగ్రాసాన్ని గోశాలకు అందించాలనే ఉద్దేశంతో పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు.

## ఆపదలో అండగా సీఎం రిలీఫ్ ఫండ్ రఘునాథపాలెంలో మాలోత్ రాజశేఖర్‌కు చెక్కు అందజేత





**రఘునాథపాలెం, ఏప్రిల్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మరో కుటుంబానికి ఉపశమనం లభించింది. హర్యా తండా గ్రామ పంచాయతీ పరిధిలోని సుఖీనితండా గ్రామానికి చెందిన మాలోత్ రాజశేఖర్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును గ్రామ నాయకులు ఘనంగా అందజేశారు. గ్రామ సర్పంచ్ స్వాతి, ఉపసర్పంచ్ శ్రీను నాయక్, 8వ వార్డు సభ్యురాలు మాలోత్ శైలజ, మాజీ వార్డు సభ్యుడు భూక్యా రాజా, బానోత్ మోహన్, బానోత్ రమేష్ తదితరులు పాల్గొని బాధితుడికి చెక్కును అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు ప్రభుత్వం అందిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో కీలకంగా నిలుస్తోందని తెలిపారు. పేద కుటుంబాలకు ఈ సహాయం ఆర్థిక భరోసా కల్పిస్తూ, వారి జీవితాల్లో ఆశాకిరణంగా మారుతోందని అన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై బాధిత కుటుంబానికి తమ మద్దతు ప్రకటించారు

## జాతీయ నాయకులకు ఘన సన్మానం

- సేవా పథంలో మరో మైలురాయి








**ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :** చంద్రబాబు జన్మదిన వేడుకల వేళ నాయకత్వానికి గౌరవ వందనం సోమవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం సేవాభావం, గౌరవం, ఆనందోత్సాహాల సమ్మేళనంగా మారింది. తెలుగుదేశం పార్టీ జాతీయ నేత నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమం సందర్భంగా పార్టీకి సేవలందిస్తున్న జాతీయ స్థాయి నాయకులను ఘనంగా సన్మానించారు. ఇటీవల తెలుగుదేశం పార్టీ జాతీయ కమిటీలో కీలక స్థానాన్ని పొందిన పోలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నరసింహులతో పాటు, జాతీయ అధికార ప్రతినిధులుగా నియమితులైన నన్నూరి నర్సిరెడ్డి, తిరునగరి జోష్ణని శాలువాలతో సత్కరించి వారి సేవలను కొనియాడారు. సేవ, నిబద్ధత, నాయకత్వానికి గుర్తింపుగా జరిగిన ఈ సన్మానం, పార్టీ కార్యకర్తల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతూ, సమిష్టి ప్రయాణానికి దారితీసే స్ఫూర్తిదాయక ఘట్టంగా నిలిచిం ది. పార్టీ రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, మండూరి సాంబశివరావు, గుత్త సీతయ్య, వడ్డెం విజయ్, మహిళా నాయ కురాలు చలసాని ఝాన్సీ రాణి, వాసిరెడ్డి స్వాతి, చెరుకూరి చల పతిరావు, బానోత్ చిట్టిబాబు, నాయుడు రామకోటి తదితరులు పాల్గొని నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సమ్మర్ డ్యాన్స్ క్యాంప్‌ను ప్రారంభించిన టౌన్ సిఐ రామకృష్ణ గౌడ్...







**జమ్మికుంట, ఏప్రిల్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్కూల్స్ కాలేజీలు వేసవి సెలవుల సందర్భంగా ఆశిష్ స్కూల్ ఆఫ్ డాన్స్ ఆధ్వర్యంలో సమ్మర్ డాన్స్ క్యాంపును జమ్మికుంట పట్టణంలోని కృష్ణ కాలనీలో సోమవారం టౌన్ సిఐ రామకృష్ణ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ ఆశిష్ స్కూల్ ఆఫ్ డాన్స్ అధినేత బూడిద ఆశిష్ రంగంలో వందలాది సినిమాలకు అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ గా పనిచేసిన గొప్ప అనుభవం ఉందని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థిని, విద్యార్థులు వేసవి సెలవులను వేసవి బావులలో ఈతలకు ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని, మొబైల్ ఫోన్స్ ఆకర్షితులు కాకుండా సన్మార్గంలో వెళ్లేందుకు క్రమశిక్షణతో కూడిన చదువుతో పాటు డాన్స్ కళ స్నేహభావాన్ని పెంపొందించడానికి శారీరక మానసిక ఉల్లాసానికి డ్యాన్స్ దోహదపడుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అతిథులు జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్, డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) శీలం శ్రీను (27వ ప్ర వార్డ్ కౌన్సిలర్ ) సాయిని రవి (టీపీసీసీ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబెర్) సుంకరి రమేష్ (పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు) చింత రమ (12వ ప్ర వార్డ్ కౌన్సిలర్ ) దిడ్డీ రాము కుతడి తిరుపతి (18వ ప్ర వార్డ్ కౌన్సిలర్ ) గడ్డం దిక్షీత్‌వడ్లకొండ రమేష్ పాతకాల ప్రవీణ్ ఇమ్మడి సతీష్ మంద వేణు దొడ్డే సదానందం తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుర్‌లో కూరగాయలు, మేకలు, పశువుల సంత శుక్రవారం నుండి ప్రారంభం

- వెల్లడించిన గ్రామ సర్పంచ్ విసంపల్లి కవితా బాలకృష్ణ







**తొర్రూరు ప్రతినిధి, ఏప్రిల్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రతిరోజు ఏదో ఒక గ్రామ పంచాయతీలో శు క్రవారం మినహా వారసంతలు నడుస్తూనే ఉన్నాయి. గ్రామంలో జరిగిన గ్రామ సభలో గతంలోని ఈ విషయాన్ని గ్రామ కమిటీ నిర్ణయం తీసుకొని ప్రతి శుక్రవారం గ్రామంలోని సంత ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నట్లు గ్రామ సర్పంచ్ సంపల్లి కవితా బాలకృష్ణ వెల్లడించారు. గత శుక్రవారం 17వ తేదీ ప్రారంభించాలని ప్రకటించినప్పుడు ఆ వారం అమావాస్య రావడంతో మరో శుక్రవారం 24వ తేదీ నా ఘనంగా ప్రారంభించాలని పేర్కొన్నారు. ఈ విషయాన్ని గ్రామంలో మైకుద్వారా విన్నవించడం జరుగుతుందని అన్నారు. గ్రామస్తులందరూ కూరగాయలకి మరో సంత అయినా పది కిలోమీటర్ల దూరం తొర్రూర్ వెళ్లి తీసుకువస్తున్నారని మేకల సంత కూడా అక్కడే ఉండటం కొందరికి కష్టంగా మారడంతో గ్రామపంచాయతీకి కొంత ఆదాయం కూడా సమకూరుతుందని విన్నవించారు. కూరగాయలు అమ్ముకునే వారు ఎవరైనా సరే ప్రతి శుక్రవారం గ్రామపంచాయతీ ఎదురుగా ఉన్న స్థలంలో కూరగాయలు అమ్ముకునే ఏర్పాటు చేస్తామన్నారు. అన్నారం వెళ్లే దారిలో గుంజేటి ముసలమ్మ ప్రాంతంలో విశాలమైన స్థలం పశువులకు తాగునీరు, నీడ అన్ని రకాల ఉండటంతో స్థలాన్ని పశువుల సంతకు అక్కడ కేటాయించడం జరిగిందని అలాగే వాహనాలలో తీసుకురావడం, తీసుకు వెళ్ళటం కూడా రహదారి ఉండటం కూడా ఒకందుకు మేలైందని పశువుల సంతను ఆ ప్రాంతంలోనే ఏర్పాటు చేయాలని కమిటీతో నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

## అంబేద్కర్, పూలే అశయాలకు అనుగుణంగా పనిచేయాలి...

**గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గుగులోత్ కిషన్ నాయక్**



**కురవి ఏప్రిల్ 20(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మండలం కొత్తూరు(సి) గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ బాదావత్ చిన్ని అధ్యక్షతన గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్ ఆధ్వర్యంలో అంబేద్కర్. పూలే ఆలోచన విధానం మీద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడుతూ అంబేద్కర్ పూలే ఆలోచన విధానానికి అనుగుణంగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని సర్పంచ్ వార్డు సభ్యులకు అయన సూచించారు. విద్యా ద్వారానే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తామని. విద్యతోనే సమాజంలో అసమానతలు తొలుగుతాయని తెలిపారు కావున గ్రామంలో విద్యార్థులను ఉన్నత చదువులు చదువుకునే విధంగా ప్రోత్సహించాలని కోరారు..దేశంలో స్వేచ్ఛ సమానత్వం కోసం. మహిళల హక్కుల కోసం. మానవ హక్కుల కోసం మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా తన జీవితాన్ని పూలే. అంబేద్కర్ కులరహిత సమాజం కోసం త్యాగం చేశారని కిషన్ నాయక్ పేర్కొన్నారు.. అంబేద్కర్ స్ఫూర్తితో సమాజంలో మానవ. మహిళల హక్కుల కోసం పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.. అనంతరం నూతన పాలక వర్గాన్ని.ఎఎన్ఎం జ్యోతి. అశా కార్యకర్త శైలజ లను శాలువా కప్పి అయన సన్మానించారు..ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి జానీ పాషా. ఉపసర్పంచ్ పగడాల కృష్ణారెడ్డి. కాంగ్రెస్ పార్టీ నాయకులు మలిశెట్టి వేణు. వార్డు సభ్యులు పేరం శ్రీరాములు. చిట్టూరి లక్ష్మి నారాయణ..కొంపెల్లి మల్లయ్య గౌడ్.పత్తేపురపు వీరన్న.ధరావత్ లక్ష్మి.ఎఎన్ఎం జ్యోతి. అశా కార్యకర్త శైలజ.. పంచాయతీ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం మధురానగర్ లో జాగిరపు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో హాక ఫార్మర్స్ సర్వీస్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే**



**గంగాధర ఏప్రిల్ 20(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. సోమవారం గంగాధర మండలం మధురానగర్ లో హాక నిర్వాహకుడు జాగిరపు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హాక ఫార్మర్స్ సర్వీస్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీసీఎంఎస్, రైతు సేవా కేంద్రాల మాదిరిగానే హాక సర్వీస్ సెంటర్లో కూడా వ్యవసాయ సేవలు అందుతాయని తెలిపారు. రైతులు హాక సర్వీస్ సెంటర్లను వినియోగించుకొని వ్యవసాయ సేవలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,సర్పంచ్లు సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, సర్పంచ్లు,కాదరి రేణుక కనుకయ్య,వేముల భాస్కర్,రెండ్ల శ్రీనివాస్,బాస వేణి శ్రీనివాస్,తూం రాజు, సత్తు కనుకయ్య, సాగి అజయ్ రావు,మేర్జ కొండయ్య, ప్రేమ్ కుమార్, మంత్రి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవం సందర్భంగా బోడుప్పల్‌లో చలివేంద్రం ప్రారంభం

- బోడుప్పల్ టీ.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షులు రామోల శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమం
- వేసవి వేడిలో ప్రజలకు ఊరటగా చలివేంద్రం
- ప్రజల దాహార్తి తీర్చేందుకు ప్రత్యేక ఏర్పాట్లు




**ఉప్పల్, ఏప్రిల్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా బోడుప్పల్‌లో టీ.ఎన్.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్రం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బోడుప్పల్, వీరారెడ్డి కాలనీ లో టీ.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షులు రామోల శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయం వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ చలివేంద్రాన్ని టిడిపి మల్కాజ్గిరి పార్లమెంట్ కార్యదర్శి వాసునూరి సన్నీ ప్రారంభించారు. ఈ సందర్భంగా రామోల శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ వేసవి ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో విద్యార్థులు, ప్రయాణీకుల దాహార్తి తీర్చేందుకు ఈ చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ఎప్పటికప్పుడు కృషి చేస్తోందని తెలిపారు. నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి నాయకత్వంతో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారని కొనియాడారు. యువతకు ప్రాధాన్యత ఇస్తూ విద్య, ఉపాధి రంగాల్లో ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తుందని తెలిపారు. బోడుప్పల్ ప్రాంతంలోని ప్రధాన కూడళ్లలో కూడా చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. అనంతరం చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కటింగ్ చేసి, మజ్జిగ పంపిణీ చేశారు. బద్దుల గాలయ్య, శ్రీకాంత్, సురేష్, సుధాకర్, విజయ్, సాయి, శ్యామ్, నవీన్, శీను తదితరులు పాల్గొన్నారు.

## టాటా ఏఐజి హెల్త్ ఇన్సూరెన్స్..

**గుండి గోపాలరావుపేటలో సీనియర్ మెంటర్ బ్రాంచ్ ప్రారంభం...**




**రామడుగు ఏప్రిల్ 20(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా రామడుగు మండలంలోని గుండి గోపాల్ రావు పేటలో సీనియర్ మెంటర్ పంజాల శ్రవణ్ గౌడ్ టాటా ఎఐజీ నూతన బ్రాంచిని టాటా ఏఐజి జోనల్ మేనేజర్ డాక్టర్ రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జోనల్ మేనేజర్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, రీజనల్ మేనేజర్ వివేకానంద, సీనియర్ ఏరియా మేనేజర్ టేకుర్తి సంధ్య, ఏరియా మేనేజర్ దావూ శేఖర్, సీనియర్ ఛానల్ సేల్స్ మేనేజర్ కరబూజ సతీష్ లు పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతంలో సీనియర్ మెంటల్ బ్రాంచ్ ప్రారంభించడం చాలా సంతోషకరం అని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రజల అవసరాల దృష్టా దూర ప్రాంతం వారికి సౌకర్యవంతంగా ఉండేందుకు మరిన్ని బ్రాంచీలు ఏర్పాటు చేయదలుచుకున్నాము అని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా టాటా ఏఐజి హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ వినియోగదారులకు ఉత్తమ సేవలు అందిస్తూందని తెలిపారు. ఈరోజుల్లో ఆరోగ్య బీమా అనేది తప్పనిసరిగా మారిందని కరోనా తర్వాత అవగాహన పెరిగిందని అన్నారు. పెరుగుతున్న ఆసుపత్రి ఖర్చుల నుండి రక్షణ కొరకు ప్రతి కుటుంబానికి ఆరోగ్య భీమా అనేది తప్పనిసరి అన్నారు. ఎంతోమంది నిరుద్యోగులకు మా కంపెనీ ఉపాధి కలిగిస్తూ, ఎన్నో కుటుంబాలకు ఆరోగ్య భీమాను అందిస్తూ మా సలహాదారులు వారి ఆర్థిక రక్షణకు బాసటగా నిలుస్తున్నారని తెలిపారు. బ్రాంచ్ ఏర్పాటు చేయుటకు ముందుకు వచ్చిన పంజాల శ్రవణ్ గౌడ్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పంజాల శేఖర్, మెంటర్లు గర్వంద మధుకర్, పైండ్ల శ్రీనివాస్, బీమా సలహాదారులు పాల్గొన్నారు.

# ప్రాణ రక్షణ కొరకు ప్రతి వాహనదారులు హెల్మెట్ ధరించాలి

**- తొర్రూరు సిఐ గణేష్ వెల్లడి**

**- మడిపల్లి ఆదర్శ గ్రామం దిశగా తీర్చిదిద్దుతున్నాం**

**- గ్రామ సర్పంచ్ నలుగురి రామలింగం**

**తొర్రూరు ప్రతినిధి,ఏప్రిల్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** నాడు ఎవరో ఒకరు హెల్మెట్ ధరిస్తే వింతగా చూసే జనం. నేడు అది ప్రతి వాహనదారుడు కి తప్పనిసరి అయింది. రహదారి ప్రమాదాలు భారీగా జరుగుతూ తలకు గాయాలతో వాహనదారులు చనిపోతున్న దృశ్యాలను మనం ఎన్నో గమనిస్తున్నాం. ఈ నేపథ్యంలో పోలీస్ ఉన్నతాధికారులు ఒక అడుగు ముందుకేసి ప్రతి వాహనదారుడు కి హెల్మెట్ తప్పనిసరి అంటూ గ్రామ గ్రామాన ప్రచారం చేస్తున్నారు. అయినప్పటికీ కూడా జనంలో మార్పు రావడం లేదు. కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకొని తప్పనిసరిగా వాహనదారుడు హెల్మెట్ ధరిస్తే హెల్మెట్ రా అయితే గ్రామంగా మారటమే కాకుండా అటు పోలీసులకు గాని ఒక గ్రామ సర్పంచ్ కానీ పేరు నిలుస్తుంది అలాగే కుటుంబ సభ్యులు ఆందోళన పడకుండా ఉంటారు. మహబూబాబాద్ జిల్లా మడిపల్లి గ్రామంలో సోమవారం తొర్రూరు సిఐ



గణేష్, ఎస్సై ఉపేందర్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు సర్పంచ్ నలుగురి రామలింగం ఆధ్వర్యంలో హెల్మెట్ అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.గ్రామస్థుల భద్రత, క్రమశిక్షణే ధ్యేయంగా మడిపల్లి గ్రామాన్ని హెల్మెట్ రహిత గ్రామంగా అందరూ హెల్మెట్ ధరించేలా మరియు పూర్తి సీసీ కెమెరాల నిఘా నీడలోకి తీసుకురావాలని గ్రామ పాలకవర్గం నిర్ణయించింది.ఈ మేరకు సోమవారం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి తొర్రూరు సీఐ గణేష్,ఎస్ఐ జి. ఉపేందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పోలీసులు మరియు



గ్రామ పెద్దల సమక్షంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సీఐ గణేష్ ప్రసంగిస్తూ. ప్రాణ రక్షణ కోసం ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో అవసరమని పేర్కొన్నారు.సర్పంచ్ నలుగురి రామలింగం ప్రసంగిస్తూ గ్రామ పాలకవర్గం, యువత సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పాలకవర్గ ప్రతినిధులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిపిఐ ఏంఎల్ మాస్ లైన్‌కు రాజీనామా..

- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అశోకన్న వర్గంలో 50 కుటుంబాలు చేరిక
- కండువా కప్పి ఆహ్వానించిన తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోకన్నా



**మహబూబాబాద్ జిల్లా ఏప్రిల్ 20(పి.సి.డబ్ల్యూ న్యూస్):** సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్‌కు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు సోమవారం రాజీనామా చేసి సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ అశోకన్న వర్గంలో చేరారు. మహబూబాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోకన్న ఆధ్వర్యంలో ఈ చేరిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సట్ల యాకన్న, జాటోత్ బిక్షపతి తదితర నాయకులతో పాటు సుమారు 50 కుటుంబాలు న్యూడెమోక్రసీ పార్టీలోకి చేరాయి. కొత్తగా చేరిన వారికి అశోకన్న పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అశోకన్న మాట్లాడుతూ, కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి స్ఫూర్తితో సాగుతున్న ప్రతిఘటన పోరాటాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. భూమి, భుక్తి, విముక్తి కోసం న్యూడెమోక్రసీ పార్టీ చేపడుతున్న పోరాటాలను చూసి ప్రజలు ఆకర్షితులవుతున్నారని అన్నారు. ఇక చేరిన నాయకులు సట్ల యాకన్న, జాటోత్ బిక్షపతి మాట్లాడుతూ, మాస్ లైన్ సిద్ధాంతాలు తమకు నచ్చకపోవడంతో రాజీనామా చేసి అశోకన్న నాయకత్వంలోని న్యూడెమోక్రసీ పార్టీలో చేరామని తెలిపారు. ఇకపై పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శారు కవిత, ఏఐకేఎంఎస్ నాయకులు ఇరుగు నాగన్న, దేవులపల్లి నర్సిరెడ్డి, భాగ్యలక్ష్మి, పి వై ఎల్ నాయకులు గణేష్, పిడిఎస్యు తెలంగాణ రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.**చేరిన వారి కుటుంబాలు** భానోత్ వీరన్న, ధారంగుల వెంకన్న, బోయిని యాకయ్య, బానోతు సర్దార్ లాల్, లాకావత్ బాల్యా, సభావట్ బిచ్చ, భూక్య బాలు, మాలోతు నరేష్, ధరంగుల సురేష్, మారేష్ , శ్రీను, ఓర్సు సైదులు, ధరంగుల సంపత్, యకేష్, తమిడ్ శెట్టి రాములు, బోయిని ఉప్పలయ్య, ఎస్.కె పాషా, పునపుర్తి సోమయ్య, భుఖ్య శ్రీను, దేగడి రామ తార, కందు మల్ల ప్రమీల, దారిపల్లి లక్ష్మి, నవీన్ , హర్ష, జల్లి శ్రావణి, జల్లి ప్రశాంత్, చుక్క వినయ్, సంగీతారావు, గుగులోతు దేవి, బుగులవత్ నరేష్, సునీత, చిత్రం అశోక్, పానుగంటి రాజు, సట్ల ప్రశాంత్, సట్ల సంతోష్, లాకావత్ బాల్య, లాకావత్ మంగ్య, బానోతు క్రాంతి కుమార్, సట్ల రమక్క, భోగ శ్రావణి, అక్కినపల్లి ఉమా, వార్త రమేష్, కురవి ప్రసాద్, సాగర్, పోతుగంటి పెట్టయ్య, సోమరపు శారద, బుర్ర స్వరూప, బాలాజీ, సోమన్న, ఓరుగంటి పవన్, ఆలకుంట్ల వెంకటేశ్వర్లు, ఆలకుంట్ల మలేష్, ఓర్సు నరసింహ, ఓర్సు మహేష్, లు చేరారు.

# అంగన్వాడి కేంద్రాల సంయుక్త ఆధ్వర్యంలో ‘పోషణ్ పక్వాడా’ కార్యక్రమం ఏర్పాటు

**- ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ నలుగురి రామలింగం హాజరయ్యారు.**

**తొర్రూరు ప్రతినిధి,ఏప్రిల్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా మడిపల్లి గ్రామపంచాయతీలో అంగన్వాడి కేంద్రాల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ నలుగురి రామలింగం హాజరయ్యారు. ప్రభుత్వం ద్వారా వచ్చే పౌష్టిక ఆహారాన్ని గ్రామస్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ నలుగురు రామలింగం పేర్కొన్నారు. గ్రామస్తులు పోషక ఆహారంపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని అంగన్వాడి సెంటర్లో ఏర్పాటు చేశారు. పౌష్టిక ఆహారం ముఖ్యంగా బాలింతలు, చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా ప్రభుత్వ పథకాలను వినియోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని వారు సూచించారు. అంగన్వాడి సెంటర్లలో టీచర్లు, ఆశ కార్యకర్తలు, ఆయాలు, సమన్వయంగా పనిచేసి ప్రభుత్వం నుండి వచ్చే పోషక పదార్థాలు అర్హులైన



వారికి అందించేలా చూడాలని సర్పంచ్ ఆదేశించారు. లబ్ధిదారులందరికీ ఎప్పటికప్పుడు అంగన్వాడీ టీచర్లు తగిన సూచనలు వారి ఆరోగ్య సంరక్షణలో బాధ్యత వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లతో పాటు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు వీరే కాకుండా గ్రామంలోని బాలింతలు, చిన్నారులు, గర్భిణీలు మహిళలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.మడిపల్లి గ్రామ పరిధిలోని నాలుగు అంగన్‌వాడీ కేంద్రాల సంయుక్త ఆధ్వర్యంలో ‘పోషణ్ పక్వాడా’ కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. గ్రామస్తుల్లో పోషకాహారంపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ నలుగురి రామలింగం మాట్లాడుతూ, ప్రభుత్వం ద్వారా సరఫరా అవుతున్న పౌష్టికాహారాన్ని గ్రామస్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్న పిల్లలు తప్పనిసరిగా ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆయన సూచించారు.అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు మరియు ఆశా కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి, ప్రభుత్వం నుండి వచ్చే పోషక పదార్థాలు అర్హులైన వారందరికీ అందేలా చూడాలని సర్పంచ్ ఆదేశించారు. లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు తగిన సూచనలు ఇస్తూ,వారి ఆరోగ్య సంరక్షణలో బాధ్యత వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు బి. అరుణమ్మ,ఎన్ ఉమాదేవి, డి. సుశీల, ఉదయశ్రీ, సుజాత,ఆశా కార్యకర్తలు ఉమ, ఉపేంద్ర, ఆయాలు సరిత, సామిలక్ష్మి మరియు సమ్మక్క పాల్గొన్నారు. వీరితో పాటు గ్రామంలోని గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# పెద్దపల్లి జిల్లాలో యునైటెడ్ TEAM క్యాలెండర్ల ఆవిష్కరణ...





**పెద్దపల్లి జిల్లా,ఏప్రిల్20(పీసీడబ్ల్యూ న్యూస్):**యునైటెడ్ తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఫర్ మైనారిటీస్ ఆధ్వర్యంలో వాల్ మరియు టేబుల్ క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని పెద్దపల్లి జిల్లా TNGOs అధ్యక్షులు, తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ శ్రీ బొంకూరి శంకర్ మరియు TNGOs అర్బన్ యూనిట్ అధ్యక్షులు ఏ. సందీప్ రెడ్డి సంయుక్తంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ షేక్ నిసార్ అహ్మద్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా మైనారిటీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంఘం కట్టుబడి ఉందన్నారు. ఉద్యోగులు తమ సమస్యలను సంఘ దృష్టికి తీసుకురావాలని, వాటిని సంబంధిత అధికారుల ముందు ప్రతినిధిత్వం చేసి పరిష్కారం సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు.అదే సమయంలో బొంకూరి శంకర్ మాట్లాడుతూ, యునైటెడ్ ఉజూావీ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. మైనారిటీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తాను పూర్తి మద్దతు అందిస్తానని హామీ ఇచ్చారు. ఉద్యోగుల హక్కుల సాధనలో ఐకమత్యం కీలకమని, అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యునైటెడ్ TEAM జిల్లా మరియు రాష్ట్ర నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బెల్లంపల్లి మైనారిటీ ఇంటర్ విద్యార్థుల ప్రభంజనం



**విద్యార్థులని సన్మానించిన మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్**

**రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంక్, మైనారిటీ సొసైటీలో ప్రథమ ర్యాంక్ సాధించి మైనార్టీ గురుకులకు వన్నెతెచ్చిన విద్యార్థి మేఘనా - ప్రిన్సిపల్ యం.డి. నీలు**

**బెల్లంపల్లి ఏప్రియల్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా నుండి బెల్లంపల్లి, మంచిర్యాల, చెన్నూర్ మైనారిటీ పాఠశాల మరియు కళాశాలలో 2025-26 సంవత్సరంలో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చాటిన కారణంగా ఈ రోజు కళాశాల విద్యార్థులను మంచిర్యాల జిల్లా కలెక్టరేట్




కార్యాలయంలో మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ , డి.యం.డబ్లు.ఓ. నీరటి రాజేశ్వరి , ఆర్.ఎల్.సి. ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లా షగుఫ్తా ఫిర్దౌస్, విజిలెన్స్ ఆఫీసర్ తహరుద్దీన్ , అకాడమిక్ కోఆర్డినేటర్ రిజ్వాన్ , మంచిర్యాల ప్రిన్సిపల్ సంధ్యా , బెల్లంపల్లి ప్రిన్సిపల్ యం.డి. నీలు విద్యార్థులను సన్మానించడం జరిగింది . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ మీకృషి – మా అందరికి గర్వం, మీ విజయం – మాకు ఆనందం అని అన్నారు.బెల్లంపల్లి, మంచిర్యాల, చెన్నూర్ మైనారిటీ పాఠశాల మరియు కళాశాలలో 2025-26 సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థుల ప్రతిభను పొగుడుతూ ఇంకా మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విద్యార్థులతో మాట్లాడి, తల్లిదండ్రులను అభినందించారు. రాష్ట్రంలోనే రెండవ స్థానం బెల్లంపల్లి మైనార్టీ విద్యార్థులు సాధించటం గర్వకారణమని అన్నారు . ఈ సందర్భంగా ప్రతిభ అధ్యాపకులను, మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూర్ ప్రిన్సిపల్స్ ల కృషి ఫలితమే అని వారిని గుర్తు చేస్తూ అభినందించడం జరిగింది. మైనారిటీ గురుకులం లో తమ పిల్లల్ని చేర్పించాలని తల్లిదండ్రులను ప్రోత్సహించడం జరిగింది.

# సేవా స్ఫూర్తితో మెరిసిన చంద్రబాబు జన్మదిన వేడుకలు

**- ఆలయంలో ప్రత్యేక పూజలు, ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు**





**ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జాతీయ నేత నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఖమ్మం టిడిపి కార్యాలయంలో ఆనందోత్సాహాల మధ్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ కార్యాలయం సమీపంలోని రామాలయ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, నాయకుడి ఆయురారోగ్యాలు, ప్రజాసేవలో మరింత శక్తి కలగాలని ప్రార్థించారు. అనంతరం కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం ద్వారా తమ అభిమానాన్ని చాటుకున్నారు. **అన్నదానం, పండ్ల పంపిణీతో మానవీయతకు ముద్ర ప్రజలతో పంచుకున్న ఆనంద క్షణాలు** జన్మదిన వేడుకల ఆనందాన్ని కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా, సేవా కార్యక్రమాల ద్వారా మరింత అర్థవంతంగా మార్చారు. 76 కేజీల భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకుంటూ బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్న నాయకులు, అభిమానులు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటారు. అలాగే కార్యాలయంలో నిర్వహించిన భారీ అన్నదాన కార్యక్రమం ద్వారా అనేకమంది అవసరమైన వారికి ఆహారం అందించి సేవా స్ఫూర్తిని ప్రతిబింబించారు. సేవ, స్ఫూర్తి, సంబరాల సమ్మేళనంగా సాగిన ఈ జన్మదిన వేడుకలు ఖమ్మంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, హడ్ హాక్ కమిటీ సభ్యులు కేతినేని హరీష్ చంద్ర, కొండబాల కర్ణాకర్, వనమా వాసు, మల్లెంపాటి అప్పారావు, వాసిరెడ్డి భాస్కరరావు, చుండూరు రాజరాజేశ్వరి, మేకల సత్యవతి, నాగార్జున శ్రీనివాస్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# సకల జనుల సంక్షేమంకోసమే అంబేడ్కర్ రాజ్యాంగం

**బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొప్పు కాంతికిరణ్**

**పచ్చగడ్డిలో పసిరిక పాము లాంటిది కాంగ్రెస్**

**కాంగ్రెస్ అంబేద్కర్ కు తీరనిద్రోహం చేసింది**

**అంబేద్కర్ ఆశయాలకు నిజమైన వారసులం మేమే**

**మోదీ పాలనలోనే దళితులకు వాస్తవిక సాధికారత**

**అంబేద్కర్ జయంతి వారోత్సవాలలో భాగంగా ఖమ్మంలో**

**ఘనంగా బీజేపీ ఎస్సీ మోర్చా మేధావుల సదస్సు**





**ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు భారతీయ జనతా పార్టీ అహర్నిశలు కృషి చేస్తోందని, తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ కొప్పు కాంతి కిరణ్ ఉద్ఘాటించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 136 జయంతి వేడుకలను పురస్కరించుకుని ఏప్రిల్ 13 నుంచి 20 వరకు పార్టీ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న జయంతి వారోత్సవాల్లో భాగంగా సోమవారం ఖమ్మం నగరంలోని ఐఎంఏ హాల్లో ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో 'మేధావుల సదస్సు' ఘనంగా జరిగింది. జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ మహాసభకు డాక్టర్ కొప్పు కాంతి కిరణ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సకల జనుల సంక్షేమం కోసం అంబేడ్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలు చేయడంలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. స్వతంత్ర భారతానికి ఒక విశిష్టమైన రాజ్యాంగం అవసరమైనప్పుడు విదేశాల నుంచి మేధావులను తీసుకురావాలని నాటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ భావించారని, అయితే మహాత్మా గాంధీ సూచనతో ఆ బాధ్యతను అంబేద్కర్‌కు అప్పగించారని గుర్తుచేశారు. ఎన్నో దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి, దేశంలోని అన్ని వర్గాలకు, మతాలకు, కులాలకు సమాన హక్కులు కల్పిస్తూ అద్భుతమైన రాజ్యాంగాన్ని ఆయన దేశానికి అందించారని కొనియాడారు. కానీ రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌ను తీవ్రంగా అవమానించిందని, పార్లమెంట్ తలుపులు మూసివేసి ఆయనను చట్టసభల్లో అడుగుపెట్టకుండా అడ్డుకోవడంతో పాటు ఎన్నికల్లో కుట్రపూరితంగా ఓడించిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ దళితుల పాలిట పచ్చగడ్డిలో పసిరిక పాము లాంటిదని ఆయన అభివర్ణించారు. అంబేద్కర్‌ను కాంగ్రెస్ పార్టీ కేవలం తమ ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే వాడుకుందని, చరిత్రలో ఆయనకు దక్కాల్సిన ప్రాధాన్యతను దక్కకుండా చేసిందని విమర్శించారు. ఈ సందర్భంగా ఇతర వక్తలు సదస్సును కొనసాగిస్తూ.. అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని, ఆయన ఎదుర్కొన్న వివక్షను సభికులకు సోదాహరణంగా వివరించారు. సమాజంలో మహిళలకు సమాన హక్కులు కల్పించే ఉద్దేశ్యంతో అంబేద్కర్ ప్రతిపాదించిన హిందూ కోడ్ బిల్లుకు నాటి కాంగ్రెస్ నాయకుల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురైందని, దానికి మనస్తాపం చెంది ఆయన తన మంత్రి పదవికి రాజీనామా చేశారని నాయకులు గుర్తుచేశారు. ఒక వర్గానికే పరిమితం చేయాలని చూసిన కుట్రలను ఛేదిస్తూ, యావత్ భారతదేశానికీ, అన్ని వర్గాల ప్రజలకు ఆయన చేసిన సేవలను నాయకులు కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం మాత్రమే అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నిజమైన పాలన అందిస్తోందని నేతలు స్పష్టం చేశారు. 2014లో మోదీ ప్రధాని అయిన నాటి నుంచి దళిత, బడుగు బలహీన వర్గాల ఆర్థిక, సామాజిక సాధికారత కోసం ఎన్నో అద్భుతమైన పథకాలను రూపొందించి అమలు చేస్తున్నారని కొనియాడారు. అంబేద్కర్ జీవిత చరిత్రకు సంబంధించిన పంచ తీర్థాలను అభివృద్ధి చేయడంతో పాటు, ఎంతో మంది మరుగున పడిన దళిత, బహుజన వీరుల చరిత్రను దేశానికి పరిచయం చేసిన ఘనత కేవలం భారతీయ జనతా పార్టీకే దక్కుతుందని ప్రశంసించారు. దళితుల అభ్యున్నతి కోసం నిస్వార్థంగా పనిచేసే ఏకైక పార్టీ బీజేపీ అని ఉద్ఘాటించారు. ఈ అద్భుతమైన సదస్సులో భాగంగా సమాజ నిర్మాణంలో విశేష కృషి చేస్తున్న పలువురిని నాయకులు ఘనంగా సత్కరించారు. అత్యున్నత విద్యను అభ్యసిస్తున్న ఎస్సీ వర్గానికి చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులను, మేధావులను వేదికపై ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సదస్సులో రాష్ట్ర నాయకులు, శ్రీరక్ష హాస్పిటల్ అధినేత డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, రుద్ర ప్రదీప్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కోటమర్తి సుదర్శన్, మందడపు సుబ్బారావు, మేకల నాగేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు, నాయకులు బోయిన వెంకట్, వీరవెల్లి రాజేష్, ఆర్వీఎస్ యాదవ్, శ్రీకృష్ణ, జైదీప్, స్వర్ణకార్, ప్రభాకర్, ఫమ్మి అనిత, మంద సరస్వతి, నక్క రవి గౌడ్, రీగన్ ప్రతాప్, తదితర ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## డంపింగ్ యార్డ్‌పై ప్రభుత్వ మొండి వైఖరి సరికాదు. ప్రజల ఉసురు పోసుకోవద్దు...

- **కాంగ్రెస్ సర్కార్ వెనక్కి తగ్గకపోతే హుజురాబాద్ సత్తా చూపెడుతం.**
- **బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి వ్యాఖ్యలు..**



**కరీంనగర్,ఏప్రిల్20(పీసీడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ రూరల్ మండలం సిర్సపల్లి శివారులో డంపింగ్ యార్డు ఏర్పాటు విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం సరికాదని, ప్రజల అభీష్టానికి అనుగుణంగా పనిచేయాల్సిన ప్రభుత్వం నేడు ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తూ మొండి వైఖరి ప్రదర్శిస్తూ ప్రజల ఉసురు పోసుకుంటుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఘాటుగావిమర్శించారు.హుజురాబాద్ పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేయతలపెట్టిన డంపింగ్ యార్డ్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ డంపింగ్ యార్డ్ వ్యతిరేక అఖిలపక్ష కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో సోమవారం రోజున కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టి, ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు జెఏసి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు మంచి చేయకపోయినా పర్వాలేదు కానీ, కీడు, హాని తలపెట్టే కార్యక్రమాలు చేపట్టవద్దన్నారు. ప్రశాంతంగా ఉన్న హుజురాబాద్ ప్రాంతాన్ని నేడు అశాంతిగా మార్చారని, డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తామనే ప్రకటన, నిర్ణయంతో గందరగోళ పరిస్థితులు సృష్టించారని మండిపడ్డారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వద్దని నెల రోజులుగా ప్రజలు ఆందోళలు నిరసన కార్యక్రమాలు, రిలే నిరాహార దీక్షలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం మొండి వైఖరితోనే ఉందన్నారు. ప్రజలంతా ఒక్కటై, అన్ని పార్టీలు ,అన్ని సంఘాలు ఒక్కటై జేఏసీగా ముక్తకంఠంతో నినదించిన ప్రభుత్వానికి చీమ కుట్టినట్టైనా లేదని ఘాటుగా వ్యాఖ్యానించారు. నిన్నటి రోజున రేవంత్ రెడ్డి ప్రభుత్వం డంపింగ్ యార్డ్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా మనసు మార్చాలని, ప్రజలంతా మూకుమ్మడిగా మల్లన్న దేవుని పట్నాలు వేసి దేవుణ్ణి వేడుకునే దయనీయ పరిస్థితుల్లో ప్రజానికం ఉండడం ఎంతో ఆవేదన కలిగిస్తుందన్నారు. ప్రభుత్వానికి మొండి పట్టుదల మంచిది కాదని, ప్రజల ఉసురుపోసుకున్న ఏ ప్రభుత్వం కూడా మనుగడ సాధించలేదని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా తన మొండి వైఖరిని మార్చుకొని ,డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, డంపింగ్ యార్డ్ రద్దు ప్రకటన చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని, హుజురాబాద్ సత్త చూపెడతామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.జె ఎ సి అఖిలపక్షం నాయకులు ఈశ్వర్ రెడ్డి రత్నం కొలిపాక సమ్మయ్య తునికి సమ్మయ్య ప్రభాకర్ రావు జైపాల్ రెడ్డి బిజెపి పట్టణ మండల అధ్యక్షులు తుర్పాటి రాజు, పారుపల్లి కొండాల్ రెడ్డి కందుగుల సర్పంచ్ ముప్పు మహేష్ నరాల రాజశకర్ కొలిపాక వెంకటేష్ చైతన్య రెడ్డి దేవా గౌడ్ సహదేవ్ పున్నం చందర్ వాసల చిరంజీవి వెంకట్రావు ఇనుగాల తిరుపతి రెడ్డి మల్లారెడ్డి యాట రాజేష్ ఖన్నా పురాణం శ్రీనివాస్ గండు కుమార్ తూర్పాటి రమేష్ వివిధ గ్రామాల ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేవనకొండలో నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ

**దేవనకొండ ఏప్రిల్20(పీసీడబ్ల్యూ న్యూస్):** దేశ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు దేవనకొండ మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా వాల్మీకి రాష్ట్ర సంస్థ అధ్యక్షురాలు కప్పట్రాల్లా బొజ్జమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని పుట్టినరోజు కేక్ కోసి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...స్వర్ణాంధ్ర నిర్మాణానికి కృషి చేస్తున్న నాయకుడు, అమరావతి నిర్మాణ కర్తగా పేరుగాంచిన నారా చంద్రబాబు నాయుడు కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. దేవనకొండలో తెలుగుదేశం పార్టీ బలంగా ఉందని, కార్యకర్తల గుండెల్లో పార్టీకి చిరస్థాయి స్థానం ఉందని పేర్కొన్నారు. ఎన్ని అవరోధాలు ఎదురైనా పార్టీ అభివృద్ధి కోసం తాను కట్టుబడి పనిచేస్తానని స్పష్టం చేశారు. దేవనకొండ మండలానికి చెందిన నాయకులు మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన సంక్షేమ సంక్షేమ వారోత్సవాలు..

**మహాత్మ జ్యోతిరావు పూలే వసతి గృహంలో పరిసరాలను పరిశీలిన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు డైట్ నేను ప్రకారం పక్కాగా నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని అందించాలి పిల్లలతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.**



**మహబూబాబాద్ జిల్లా ఏప్రిల్20(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు వారం రోజులు రాష్ట్రవ్యాప్తంగా అన్ని వసతి గృహాలు సంక్షేమ విద్యాసంస్థలలో సంక్షేమ వారోత్సవాలు ప్రారంభం అయ్యాయి,మహబూబాబాద్ జిల్లా గూడూరు మరిమిట్టా మహాత్మ జ్యోతిరావు పూలే వసతిగృహం (బాలికలు) లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పాల్గొని పిల్లలతో కలిసి భోజనం చేశారు, ఈ సందర్భంగా కలెక్టర్ మహాత్మ జ్యోతిరావు పూలే వసతి గృహంలో పరిసరాలను పరిశీలించారు,ఈ వారం రోజులలో ప్రతిరోజు ఒక థీమ్ ద్వారా వసతి గృహాలలో సానిటేషన్, మైనర్ రిపేర్, హెల్త్, స్టోర్ పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు,వసతి గృహంలోని స్టోర్ గది, తరగతి గదులు, కిచెన్, డైనింగ్ హాల్, మరుగుదొడ్లు, లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సంబంధిత వసతి గృహాల సిబ్బంది ఆదేశించారు,భోజనం సిద్ధం చేసే సిబ్బంది కి షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు, అన్ని వసతి గృహాలలో ఫిర్యాదుల బాక్సులు ఏర్పాటు చేయాలని సూచించారు, విద్యార్థిని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు, డైట్ నేను ప్రకారం పక్కాగా నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని అందించాలని, విద్యతోపాటు క్రీడా మానసిక వికాసం తదితర అంశాలపై శిక్షణ ఇప్పించాలని, సమ్మర్ క్యాంపు ల ద్వారా పిల్లలకు క్రీడల్లో పాల్గొనే అవకాశం కల్పించాలన్నారు, పిల్లల యొక్క విద్యాసామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు నూతన టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డిజిటల్ తరగతుల ద్వారా అత్యాధునిక వినూత్న రీతిలో విద్యాబోధనలు అందించాలని ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులకు సూచించారు,అత్యుత్తమ ఫలితాలను సాధించేందుకు కృషి చేయాలని, ఈ వారం రోజులు అన్ని విద్యాసంస్థలలో రోజువారి కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు,ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం రోజున నుండి ఏప్రిల్ 26 వరకు వారం రోజులు జిల్లాలో సంక్షేమ వారోత్సవాలను నిర్వహించడం కోసం ఇప్పటికే పక్కా ప్రణాళికతో ప్రతి ఒక్కరికి వసతి గృహాలు హాస్టల్స్, విద్యాసంస్థలను కేటాయించడం జరిగిందని తెలిపారు, కలెక్టర్ వెంట గూడూరు తాసిల్దార్ నాగభవాని, ఎంపీడీవో, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో మైనారిటీ గురుకుల విద్యార్థుల మెరుగైన ప్రతిభ...






**కరీంనగర్,ఏప్రిల్20(పీసీడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన 2026 విద్యాసంవత్సర ఫలితాల్లో మైనారిటీ గురుకుల కళాశాలల విద్యార్థులు విశేష ప్రతిభ కనబర్చినట్లు మానకొండూర్ బాలుర గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పడిశెట్టి సంపత్ తెలిపారు.ఎంపీసీ/బైపీసీ విభాగంలో హుజురాబాద్ బాలుర కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఎన్. రాజకుమార్ స్వామి 948 మార్కులు, అంజన్న 900, ఎం. రాహుల్ 916, శ్రీనాథ్ రెడ్డి 913 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో మొహమ్మద్ హనీఫ్ 447, మొహమ్మద్ సమీర్ 445, షేర్ ఖాన్ 431, పి. రోహిత్ 431 మార్కులు సాధించారు.ఆర్ట్స్ విభాగంలో మానకొండూర్ బాలుర కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులు మనోజ్ 460, ఎండీ రెహాన్ 446, రాజేష్ 442, ఎం. సాగర్ 433 మార్కులు సాధించగా, ద్వితీయ సంవత్సరంలో ఎండీ అష్రాఫ్ 866, సి.హెచ్ చందు 857, డి. అభిషేక్ 828 మార్కులు సాధించారు.బాలికల గురుకుల కళాశాలల్లో కూడా విద్యార్థినీలు మెరుగైన ఫలితాలు సాధించారు. కరీంనగర్ గర్ల్స్-2 కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థినీలు తబస్సుమ్ లారా 988, అఫ్రీన్ ఫాతిమా 982, సాజిదా 981 మార్కులు సాధించగా, ప్రథమ సంవత్సరంలో అలీజా మరియం 459, మెహరోజ్ తంకీన్ 458, షైక్ సుహానా 450 మార్కులు సాధించారు. 400 పైగా మార్కులు సాధించిన వారు 30 మంది ఉన్నట్లు ప్రిన్సిపాల్ ఎన్. సరిత తెలిపారు.చొప్పదండి బాలికల కళాశాలలో ఆర్ట్స్ విభాగంలో ద్వితీయ సంవత్సరం విద్యార్థినీలు జాస్మిన్ 965, మౌనిక 959, పావని 957, శీరీన్ 950,రుత్విక 933 మార్కులు సాధించారు.విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం, క్రమశిక్షణతో కూడిన విద్యా విధానం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని ప్రిన్సిపాల్ డాక్టర్ పడిశెట్టి సంపత్ పేర్కొన్నారు.మైనారిటీ గురుకుల కళాశాలల్లో ప్రవేశాలు కొనసాగుతున్నాయని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



Dr.Pidishetti Sampath, Principal

# అగ్ని ప్రమాదాల నివారణకు అవగాహన అవసరం: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి.



**కర్నూలు ఏప్రిల్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అగ్ని ప్రమాదాల నివారణకు అవగాహన అవసరమని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా ఏప్రిల్ 14 నుండి 20 వరకు నిర్వహించిన కార్యక్రమాలలో భాగంగా చివరి రోజు సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియం కారిడార్‌లో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అగ్నిమాపక పరికరాల ప్రదర్శనను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 14 నుండి 20 వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా జిల్లాలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. "సేఫ్ స్కూల్, సేఫ్ హాస్పిటల్ & ఫైర్ సేఫ్టీ సొసైటీ టుగెదర్ ఫర్ ఫైర్ ప్రివెన్షన్" అనే ప్రధాన థీమ్‌తో ఈ కార్యక్రమాలు నిర్వహించి, అన్ని వర్గాల ప్రజల్లో అగ్ని భద్రతపై అవగాహన కల్పించామన్నారు. అగ్ని ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, అపార్ట్మెంట్ లలో, కార్యాలయాల్లో తప్పనిసరిగా అగ్నిమాపక పరికరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రమాదం సంభవించిన వెంటనే అగ్నిమాపక శాఖ అత్యవసర సేవ నంబర్ 101 కు సమాచారం అందించడం ద్వారా వేగవంతమైన సహాయం పొందవచ్చని కలెక్టర్ సూచించారు. సమయస్ఫూర్తి, అప్రమత్తత తో ప్రాణ, ఆస్తి నష్టాలను గణనీయంగా తగ్గించుకోవచ్చని తెలిపారు. అనంతరం అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా అగ్నిప్రమాదాల నివారణ, తీసుకోవలసిన చర్యలు, జాగ్రత్తలకు సంబంధించిన పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి (ఇంచార్జి) చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, ఏ.డి.ఎఫ్.వో చిన్న బజారి, లీడింగ్ ఫైర్ మ్యాన్ రంగస్వామి, వెంకటరాముడు, కార్యాలయ సిబ్బంది మల్లికార్జున, రామాంజనేయులు, నాగేశ్వరరావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సమాజానికి మార్గదర్శకుడు విశ్వగురు మహాత్మా బసవేశ్వర: జిల్లా కలెక్టర్ డాక్టర్.ఏ.సిరి.



**కర్నూలు ఏప్రిల్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :** విశ్వ గురుమహాత్మా బసవేశ్వర తన జీవితాంతం సౌభ్రాతృత్వం, సమానత్వం అనే విలువలను ఆచరణలో పెట్టి సమాజానికి మార్గదర్శకుడిగా నిలిచారని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అన్నారు. సోమవారం కర్నూలు కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో సెట్కూర్ ఆధ్వర్యంలో మహాత్మా బసవేశ్వర 893వ జయంతిని పురస్కరించుకొని వీరశైవ సంఘం నాయకులు, అధికారుల తో కలిసి జిల్లా కలెక్టర్ మహాత్మా బసవేశ్వర చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో కుల వ్యవస్థను వర్ణ భేదాలను లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది మహాత్మా బసవేశ్వర అని కొనియాడారు. కర్ణాటక రాష్ట్రం బాగేవాడి లో జన్మించిన మహాత్మా బసవేశ్వర బసవన్న వచ్చిన సాహిత్యంతో ప్రజలందరిని కులమతాలకతీతంగా ఏకం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి (ఇంచార్జి) చిరంజీవి, సెట్కూర్ సీఈవో వేణుగోపాల్, జిల్లా పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ అధికారి లక్ష్మీనారాయణ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గాండ్ల శ్రీధర్, జిల్లా క్రీడ ప్రాధికార సంస్థ అధికారి భూపతి రావు, రాష్ట్ర వీరశైవ ఐక్య వేదిక అధ్యక్షులు మల్లికార్జునప్ప, ఉపాధ్యక్షులు వీర శేఖరప్ప, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖరప్ప, రాష్ట్ర జంగమ సంక్షేమ సమాజం అధ్యక్షులు మల్లికార్జునయ్య, వీరశైవ సాధికార సమితి కన్వీనర్ టి.డి.పి శివరాజు, యాగంటీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పనులు నాణ్యతతో నిర్ణీత కాలంలో పూర్తి చేయాలి

- ఖమ్మం 44వ డివిజన్ లో 1.5 కోట్లతో చేపట్టిన సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



**ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :** నగర అభివృద్ధి పనులు నాణ్యతతో, నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 44వ డివిజన్‌లో కోటి 50 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. 44వ డివిజన్ లో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రజలకు దీర్ఘకాల ప్రయోజనం చేకూరేలా నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనులు నిర్ణీత కాలంలో పూర్తయ్యేలా కాంట్రాక్టర్లు కట్టుబడి ఉండాలని తెలిపారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు పనులను పర్యవేక్షిస్తూ నాణ్యత కాపాడాలని సూచించారు. ఖమ్మం నగరాన్ని పరి శుభ్రంగా, పచ్చదనంతో అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పూనుకొల్లు నీరజ, కమీషనర్ అభిషేక్ అగస్త్య, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అసిస్టెంట్ కమీషనర్ అనిల్ కుమార్, ఆర్డీఓ శ్రీనివాస్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, వ్యాపారస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# 'సంక్షేమ వారం' కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా యంత్రాంగం

**- 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహణ**

**- ఏప్రిల్ 20 నుండి 26 వరకు ప్రత్యేక కార్యక్రమాలు**

**- 166 హాస్టళ్లు, కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో కిచెన్ శానిటేషన్ డ్రైవ్**

**- ఫీల్డ్ స్థాయిలో విస్తృతంగా పర్యవేక్షణ చేసిన అధికారులు**

**- విద్యార్థుల ఆరోగ్యం, శుభ్రతపై ప్రత్యేక దృష్టి**









**ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 'సంక్షేమ వారం' కార్యక్రమం విజయవంతంగా ప్రారంభమైంది. వెల్ఫేర్ వీక్ కార్యక్రమం నిర్వహణ కోసం జిల్లాలోని హాస్టల్స్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలు, రెసిడెన్షియల్ గురుకులాలకు మండల స్థాయి అధికారులను పర్యవేక్షణ అధికారులుగా, ఇన్చార్జులుగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా మొదటి రోజు సోమవారం సంబంధిత అధికారులు ఫీల్డ్ స్థాయిలో రెసిడెన్షియల్ విద్యాసంస్థలను సందర్శించి కిచెన్, శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, జిల్లా వ్యాప్తంగా 166 హాస్టళ్లు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు(కెజిబివి), రెసిడెన్షియల్ పాఠశాలల్లో కిచెన్ శుభ్రత కార్యక్రమం విజయవంతంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఏఈ, డిఈలు, ఎంపీడీవోలు ప్రత్యక్షంగా పాఠశాలలను సందర్శించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల పరిసరాలను పరిశీలించి, శుభ్రత స్థాయిని తనిఖీ చేయడంతో పాటు కామన్ డైట్ అమలు పరిస్థితులను పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా శానిటేషన్ ప్రాముఖ్యతను వివరించి, పరిశుభ్రతను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. వెల్ఫేర్ వీక్ లో భాగంగా ఏప్రిల్ 21న వెల్ఫేర్ విద్యార్థులకు టాలెంట్ టెస్ట్, ఏప్రిల్ 22న హాస్టల్స్ కు ఉన్న చిన్న పాటి మరమ్మతులు చేపట్టడం, ఏప్రిల్ 23న తల్లి దండ్రులు– ఉపాధ్యాయుల సమావేశం, ఏప్రిల్ 24న నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, ఏప్రిల్ 25న విద్యార్థులకు సమ్మర్ క్యాంపులు, ఏప్రిల్ 26న బడి బాట కార్యక్రమం నిర్వహించనున్నారు. జిల్లాలోని అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి వెల్ఫేర్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతం చేసి విద్యార్థులకు ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం.

# ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికకు 27వినతులు



**తిరుపతి ఏప్రిల్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 27 వినతులు వచ్చాయని అదనపు కమిషనర్ శారదా దేవి తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంది కార్యాలయంకు నేరుగా వచ్చి 23మంది వినతులు సమర్పించగా, 4 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా మధురా నగర్, రాఘవేంద్ర నగర్ లోని వాకర్స్ వే పై జరుగుతున్న అందికారిక నిర్మాణాలను తొలగించాలని, ఆటో నగర్ లోని అంబేద్కర్ కాలనిలో నూతన కాలువ నిర్మించాలని, ఎమ్మార్ పల్లి వినాయక స్వామి గుడి వద్ద ఆక్రమణలు తొలగించలని, ఇందిరా మైదానం వద్ద ఇంకా టెంకాయల బండి తొలగించలేదని, న్యూ ఇందిరా నగర్ నందు త్రాగునీరు సరిగా రావడం లేదని, ఎల్. ఆర్. ఎస్ అప్రూవల్ చేయాలని, కోటకొమ్మల వీధిలోని అన్నమయ్య హోటల్ వలన ఇబ్బందిగా ఉంది పరిష్కరించాలని, డిఫెన్స్ కాలనిలో హోమ్ స్టే వారు చెత్త వేయడంతో అపరిశుభ్రంగా ఉంది పరిష్కరించాలని కోరారు. ఆయా విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపి ఖాన్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, ఏసీపీ లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

# నెల్లూరులో పండుగలా చంద్రన్న జన్మదిన వేడుకలు

**మంత్రి నారాయణ ఆదేశాలతో సిటీలో అంబరాన్నంటిన సంబరాలు**

**76 కేజీల కేక్ కటింగ్ తో ముఖ్యమంత్రికి నెల్లూరు నీరాజనం.**

**పేదలకు చీరల పంపిణీ, అన్నదానాలతో సేవాకార్యక్రమాలు చేసిన టీడీపీ నేతలు .**

**బాణాసంచా మోతతో దద్దరిల్లిన నెల్లూరు సిటీ**



**నెల్లూరు ఏప్రిల్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :** -రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు నెల్లూరు సిటీ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు పండుగలా జరిగాయి. రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో తొలుత నర్తకీ సెంటర్ వద్ద ఉన్న స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి భారీ గజమాల వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం 76 కేజీల భారీ కేక్ కట్ చేసి, బాణాసంచాల మోతలు జయహో చంద్రన్న నినాదాల మధ్య సంబరాలు నిర్వహించారు. పేదలకు చీరల పంపిణీ ,అన్నదాన కార్యక్రమాలు చేపట్టి సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. అనంతరం ములిముడి బస్టాండ్ వద్ద రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ కపిర శ్రీనివాసులు, పార్లమెంటు మహిళా విభాగం అధ్యక్షురాలు కపిర రేవతి ఆధ్వర్యంలో వేడుకలు అత్యంత వైభవంగా సాగాయి. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ నాడు ఎన్టీఆర్ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని కాపాడితే, నేడు చంద్రబాబు గారు ప్రపంచం గర్వపడేలా పాలన సాగిస్తున్నారని కొనియాడారు. ఆయన చరిష్మా వల్లే నేడు ఏపీకి లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని స్పష్టం చేశారు. బాజాభజంత్రీల మధ్య కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున మిఠాయిలు పంపిణీ చేస్తూ నగరమంతా పండుగ వాతావరణాన్ని నింపారు. మేయర్ సుజాతా అశోక్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ లు మాట్లాడుతూ 76 ఏళ్ల వయసులో కూడా 26 ఏళ్ల యువకుడిలా రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు పరుగెడుతున్నారని కొనియాడారు. అమరావతి నిర్మాణం తో పాటు ప్రజా సంక్షేమం కోసం తన కుటుంబాన్ని సైతం పక్కన పెట్టి శ్రమిస్తున్న మహానేత కింద పనిచేయడం తమకు గర్వకారణమ న్నారు.

రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరపు సుబ్బారావు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు విజేత రెడ్డి ,డిప్యూటీ మేయర్ తహసీన్ ఇంతియాజ్, నగర అధ్యక్షు డు మామిడాల మధు, డివిజన్ ఇన్చార్జిలు స్థానిక టిడిపి నాయకులు ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు



# ఆపద్బాంధవుడు చిరంజీవి..

## రెండు కుటుంబాలకు రూ. 20 లక్షల ఆర్థిక సాయం



మెగాస్టార్ చిరంజీవి మరోసారి తన పెద్ద మనసు చాటుకున్నారు. వెండితెరపైనే కాదు, నిజ జీవితంలోనూ తను హీరోనే అని నిరూపించుకున్నారు. ఆపదలో ఉన్న ఇద్దరు సినీ కార్మికుల కుటుంబాలకు వారం వ్యవధిలోనే అండగా నిలిచారు. వారి వైద్య అవసరాల కోసం సుమారు రూ. 20 లక్షల భారీ ఆర్థిక సాయం అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలబడటంలో ఆయన ఎప్పుడూ ముందుంటారని ఈ ఘటనలు మరోసారి స్పష్టం చేశాయి.

వివరాల్లోకి వెళితే... సినీ పరిశ్రమలో మేకప్ ఆర్టిస్ట్‌గా పనిచేస్తున్న శివనాథ్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. చికిత్సకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఆయన పరిస్థితి తెలిసి చిరంజీవి వెంటనే స్పందించారు. ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 10.5 లక్షల మొత్తాన్ని అందజేసి ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. శివనాథ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే, తన వద్ద గతంలో మేనేజర్‌గా పనిచేసిన నరసయ్య భార్యకు అత్యవసరంగా బైపాస్ సర్జరీ చేయాల్సి వచ్చింది. ఈ విషయం తెలియగానే చిరంజీవి తక్షణమే స్పందించి రూ. 9.5 లక్షల ఆర్థిక సహాయం అందించారు. కేవలం డబ్బు ఇవ్వడమే కాకుండా, సర్జరీకి సంబంధించిన ఏర్పాట్లను కూడా స్వయంగా పర్యవేక్షించి ఆ కుటుంబానికి పెద్ద దిక్కుగా నిలిచారు.

చిరంజీవి ఇలాంటి సేవలు చేయడం కొత్తేమీ కాదు. దశాబ్దాలుగా చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రక్తదానం, నేత్రదానం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ లక్షలాది మందికి సాయపడ్డారు. ముఖ్యంగా కరోనా మహమ్మారి సమయంలో ఆక్సిజన్ బ్యాంకులు ఏర్పాటు చేసి వేలాది ప్రాణాలను కాపాడిన సంగతి తెలిసిందే. తన తోటి కళాకారులు, కార్మికులు కష్టాల్లో ఉంటే ఆయన చూపిస్తున్న చొరవ ఎందరికో ఆదర్శంగా నిలుస్తోంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ విభూషణ్ పురస్కారానికి తన సేవా కార్యక్రమాలతో చిరంజీవి మరింత వన్నె తెస్తున్నారని అభిమానులు, సినీ ప్రముఖులు ప్రశంసిస్తున్నారు.

ఇక సినిమాల విషయానికొస్తే, ప్రస్తుతం ఆయన వశిష్ఠ దర్శకత్వంలో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న 'విశ్వంభర' చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమాతో పాటు దర్శకుడు బాబీతో మరో ప్రాజెక్ట్‌లో కూడా పనిచేయనున్నారు.



# రేసింగ్ ట్రాక్‌పై హీరో అజిత్ సత్తా..

## బెల్జియంలో రెండో స్థానంలో టీం!

ప్రముఖ సినీ నటుడు అజిత్ కుమార్ సహ యజమానిగా ఉన్న రేసింగ్ టీం అంతర్జాతీయ స్థాయిలో మరోసారి సత్తా చాటింది. బెల్జియంలోని ప్రఖ్యాత స్పే ఫ్రాంకోర్‌చాంప్స్ సర్క్యూట్‌లో జరిగిన మిచెలిన్ 12ఎ రేసులో 'అజిత్ కుమార్ రేసింగ్ బై రెడ్ యాంట్' టీం రెండో స్థానంలో నిలిచి పోడియంను కైవసం చేసుకుంది. ఈ విజయంతో భారత మోటార్‌స్పోర్ట్స్ అభిమానులు గర్వంతో ఉప్పొంగిపోతున్నారు.2025 మిచెలిన్ 24ఎ సిరీస్ యూరోపియన్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా ఈ పోటీ జరిగింది. ఏప్రిల్ 19, 20 తేదీల్లో రెండు భాగాలుగా నిర్వహించిన ఈ 12 గంటల ఎండ్యూరెన్స్ రేసులో అజిత్ టీం 992-ూవీ క్లాస్‌లో బరిలోకి దిగింది. అజిత్ కుమార్‌తో పాటు ఫ్రాన్స్‌కు చెందిన ఫాబియన్ ద్యూఫియక్స్, బెల్జియంకు చెందిన మాథ్యూ విన్సెంట్ ఆర్ డెట్రీ డ్రైవర్లుగా వ్యవహరించారు. వీరు నడిపిన చ901 పోర్షే 911 ఊ3 కప్ (992) కారు రేసులో అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది.

ఈ 2025 సీజన్‌లో అజిత్ రేసింగ్ టీం పోడియం ఫినిష్ సాధించడం ఇది మూడోసారి కావడం విశేషం. ఇంతకుముందు దుబాయ్‌లో జరిగిన 24ఎ రేసులో, ఇటలీలోని ముగెల్లోలో జరిగిన 12ఎ రేసులోనూ మూడో స్థానంలో నిలిచింది. ఇప్పుడు బెల్జియంలో రెండో స్థానాన్ని సాధించి తమ నిలకడైన ప్రదర్శనను కొనసాగించింది.ఈ విజయంపై అజిత్ మేనేజర్ సురేష్ చంద్ర స్పందిస్తూ, "భారత మోటార్‌స్పోర్ట్స్‌కు ఇది గర్వకారణమైన క్షణం. ప్రతిష్ఠాత్మక స్పే సర్క్యూట్‌లో అజిత్, అతని బృందం అద్భుతమైన్రూ2 పోడియం ఫినిష్ సాధించారు. ప్రపంచ వేదికపై అభిరుచి, పట్టుదలకు ఇది నిదర్శనం" అని సోషల్ మీడియాలో పేర్కొన్నారు.



## నో కామెడీ.. ఓన్లీ సీరియస్.. రూట్ మార్చిన తరుణ్ భాస్కర్!


టాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేకమైన శైలిని ఏర్పరుచుకున్న దర్శకుడు తరుణ్ భాస్కర్ ఇప్పుడు అనూహ్యమైన నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటివరకు సరదాగా సాగే యూత్ ఫుల్ కామెడీ సినిమాలతో అలరించిన ఆయన, ఇకపై తన రూట్ మార్చబోతున్నారు. సందీప్ రెడ్డి వంగా లాంటి దర్శకుల స్ఫూర్తితో పక్కా సీరియస్ డ్రామాలు తీయాలని ఫిక్స్ అయ్యారు. ఈ మార్పు వెనుక ఉన్న అసలు కారణం ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. కామెడీకి గుడ్ బై.. సీరియస్ డ్రామానే నా టార్గెట్:'పెళ్లి చూపులు', 'ఈ నగరానికి ఏమైంది' వంటి సినిమాలతో యూత్ లో క్రేజ్ సంపాదించిన తరుణ్ భాస్కర్, ఇకపై తన కెరీర్‌లో కొత్త చాప్టర్ మొదలుపెట్టబోతున్నారు. ఇప్పటివరకు ఆయన చేసిన సినిమాల్లో కామెడీ పాళ్లు ఎక్కువ. కానీ, ఇకపై ఆ కామెడీని పక్కన పెట్టి 'సందీప్ రెడ్డి వంగా', 'ఆదిత్య ధర్' వంటి దర్శకుల శైలిలో పవర్‌ఫుల్ అండ్ సీరియస్ డ్రామాలను తెరకెక్కించాలనుకుంటున్నారు. కేవలం వినోదం కోసమే కాకుండా, ప్రేక్షకుల గుండెల్లో బలంగా నాటుకుపోయే కథల వైపు ఆయన అడుగులు వేస్తున్నారు. అర్జున్ రెడ్డి లాంటి రా అండ్ రస్టిక్ సినిమాలు తనపై గట్టి ప్రభావం చూపాయని తరుణ్ స్వయంగా వెల్లడించారు. ూశ్రీంశీ =ము౹ు - రాజమౌళిని చూసి ఆశ్చర్యపోతున్న టీం కమిట్ అయిన సినిమాలు పూర్తి కాగానే కొత్త అవతారం: ప్రస్తుతం తరుణ్ భాస్కర్ చేతిలో కొన్ని ప్రాజెక్టులు ఉన్నాయి. ఇవి పూర్తి కావడానికి దాదాపు రెండేళ్ల సమయం పడుతుందని ఆయన అంచనా వేస్తున్నారు. అయితే, ఒకసారి ఈ బాధ్యతలు తీరగానే, తన పంథాను పూర్తిగా మార్చేస్తానని స్పష్టం చేశారు. ఈ గ్యాప్‌లో ఆయన నటుడిగా కూడా బిజీగా ఉన్నారు. మే 1న విడుదల కాబోతున్న 'గాయపడ్డ సింహం' చిత్రంలో ఆయన హీరోగా నటించారు. ఇక ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగానే తన మనసులోని మాటను బయటపెట్టారు. ఇప్పటివరకు చూసిన తరుణ్ భాస్కర్ వేరు, ఇకపై చూడబోయే వెర్షన్ వేరనే సంకేతాన్ని ఆయన క్లియర్ గా ఇచ్చేశారు.

# వాట్ ఏ జర్నీ...

## పూరీ జగన్నాథ్ కెరీర్ పై విజయ్ సేతుపతి ట్వీట్

టాలీవుడ్ డైనమిక్, డ్యాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ భారత చలనచిత్ర పరిశ్రమలో 26 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన దర్శకత్వంలో 'స్లమ్‌డాగ్ - 33 టెంపుల్ రోడ్' చిత్రంలో నటిస్తున్న ప్రముఖ నటుడు విజయ్ సేతుపతి సోషల్ మీడియా వేదికగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.పూరీ జగన్నాథ్‌పై ప్రశంసలు కురిపిస్తూ విజయ్ సేతుపతి ఒక ప్రత్యేక పోస్ట్ పెట్టారు. "ఈ 26 ఏళ్ల ప్రయాణం ఒక మైలురాయి మాత్రమే కాదు.. ధైర్యం, నమ్మకం, నిర్భయ స్వరంతో నిర్మించిన ఒక గొప్ప లెగసీ. ఆయన స్ఫూర్తినిస్తూ, ఉత్తేజపరుస్తూ ఇండస్ట్రీని శాసిస్తున్నారు. పూరీ గారూ, మీతో కలిసి 'స్లమ్‌డాగ్' చిత్రానికి పనిచేయడం గొప్ప అనుభవం. నటులుగా మమ్మల్ని నమ్మి, మా కంఫర్ట్ జోన్‌ల నుంచి బయటకు నెట్టే దర్శకులు కావాలి. మీరు ఆ పనిని చాలా సులువుగా చేస్తారు. ఈ సినిమా మనందరికీ ప్రత్యేకంగా నిలిచిపోతుందని నమ్ముతున్నాను," అని పేర్కొన్నారు.పూరీ మరిన్ని విజయాలు సాధించి, ప్రభావవంతమైన కథలతో ప్రేక్షకులను అలరించాలని విజయ్ సేతుపతి ఆకాంక్షించారు. పూరీ కనెక్ట్స్ పతాకంపై ఛార్మి కౌర్‌తో కలిసి పూరీ జగన్నాథ్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో విజయ్ సేతుపతి, టబు, సంయుక్త, బ్రహ్మాజీ వంటి ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. 'స్లమ్‌డాగ్' చిత్ర బృందం కూడా పూరీకి శుభాకాంక్షలు తెలియజేసింది.





## ఇద్దరి భామల నయా స్ట్రాటజీ!

హీరోయిన్ల పాత్రల్లో ఎన్నో రకాల మార్పులు చోటుచుసుకుంటున్నాయి. ఒకప్పుడు స్టార్ హీరోయిన్ అంటే కేవలం పెద్ద సినిమాల్లో గ్లామర్ కోసమో? పాటల కోసమో? అనే భావన ఉండేది. కానీ దీపికా పదుకోణే, రష్మికా మందన్నా వంటి అగ్ర కథానాయికలు ఆ మూస పద్ధతిని తాజాగా చెరిపేస్తున్నట్లే కనిపిస్తుంది. కెరీర్ ప్లానింగ్‌లో భారీ కమర్షియల్ చిత్రా లతో పాటు కంటెంట్ ఉన్న చిన్న సినిమాలను , నటనకు ఆస్కారం ఉన్న పాత్రలను ఎంచుకుంటూ సరికొత్త వ్యూహాన్ని అనుసరిస్తున్నారు. దీపికా పదుకోణే కెరీర్‌ను గమనిస్తే కమర్షియల్ పాత్రలకు పూర్తిగా దూరం కాకుండా తెలివైన ఆట ఆడుతోంది.ఓవైపు ఆ తరహా పాత్రలకు కమిట్ అవుతూనే? మరోవైపు -గెహ్రాయియాన్-, -పద్మావత్- వంటి ప్రయోగాత్మక చిత్రాల్లోనూ సత్తా చాటిన సంగతి తెలిసిందే. స్టార్ హీరోల సరసనే కాకుండా? కథను మలుపు తిప్పే బలమైన పాత్రల కోసం దీపిక ఫోకస్ చేసి పని చేస్తోంది. ఇది అమ్మడి మార్కెట్ విలువను పెంచడమే కాదు. నటిగా ఆమెలోని విలక్షణతను ప్రపంచానికి చాటి చెబుతోంది. టాలీవుడ్ సంచలనం రష్మిక మందన్నా? కూడా ఇదే బాటలో నడుస్తోంది.

-పుష్ప- వంటి కమర్షియల్ సక్సెస్‌ల తర్వాత ఆమె కేవలం భారీ చిత్రాలకే పరిమితం కాకుండా? -మైసా- వంటి యాక్షన్ ఓరియెంటెడ్ రోల్స్ , చిన్న సినిమాల్లోనూ నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలకు కమిట్ అవుతోంది.

గ్లామర్ కంటే పర్ఫార్మెన్స్‌కే ఎక్కువ మార్కులు పడతాయని గ్రహించిన రష్మిక విభిన్నమైన జోనర్లను ప్రయత్నిస్తోంది. అలా అమ్మడు తన ఇమేజ్‌ను మార్చుకుంటోంది. ఈ నేపథ్యంలో రష్మికకు అన్ని భాషల ప్రేక్షకులలో ఆదరణ పెరుగుతోంది. ఈ నయా స్ట్రాటజీ వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం లాంగ్ కెరీర్. గ్లామర్ అనేది ఒక వయసు వరకే పరిమితం. కానీ నటన అనేది దశాబ్దాల పాటు గుర్తింపును ఇస్తుందని నేటి తరం హీరోయిన్లు నమ్ముతున్నారు. చిన్న సినిమాల్లో నటించడం వల్ల నటిగా వారి ప్రతిభకు పదును పెట్టడమే కాదు. కొత్త దర్శకులకు అండగా నిలిచినట్లు అవుతుంది. దీంతో పరిశ్రమలో వారి గౌరవం పెరుగుతుంది. అలాగే ఓటీటీ విప్లవం కూడా హీరోయిన్ల ఆలోచనా విధానంలో మార్పు తెచ్చిందన్నది కాదనలేని నిజం. పెద్ద సినిమాల్లో అతిథి పాత్రల కంటే? చిన్న సినిమాల్లో , వెబ్ సిరీస్‌లలో లీడ్ రోల్స్ వచ్చే గుర్తింపుతో మంచి అవకాశాలు ఒడిసి పట్టుకుంటున్నారు. బాక్సాఫీస్ లెక్కల కంటే ప్రేక్షకులు కంటెంట్‌కే పట్టం కడుతున్నారు. అందుకే స్టార్ హోదా ఉన్నా? రిస్క్ తీసుకొని విభిన్నమైన కథలను ఎంచుకోవడం హీరోయిన్ల ధైర్యానికి - దూరదృష్టికి నిదర్శనం. దీపికా పదుకొణే, రష్మికా మందన్నా? వంటి భామలు సృష్టిస్తోన్న ఈ ట్రెండ్ రాబోయే తరం హీరోయిన్లకు దిక్సూ చిలా మారుతోంది. గ్లామర్ అనేది అలంకారం మాత్రమేనని అసలైన బలం నటనలోనే ఉందని ఈ భామలు నిరూపిస్తున్నారు.

